జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 59 | హైదరాబాద్, మే 15 సోమవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

# నిలిచిన ధాన్యం కొనుగోళ్లు..

## ఆగని తరుగు దోపిడీలు



జగిత్యాల :ధర్మపురి నియోజక వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోయాయి. లారీలు రాక పోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని రైతులు అంటున్నారు. దీంతో హమాలీలు కాంటాలు సైతం నిలిపేశారు. ధాన్యం లోడుతో వెళ్లిన ఒక్కో లారీ రైస్ మిల్లు దగ్గర మూడు రోజుల పాటు వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొందని వారు చెబుతున్నారు. చేసేదేమీ లేక ఖర్చు ఎక్కువైనా ట్రాక్టర్లతో మిల్లులకు తరలిస్తున్నామని ఆవేదన చెందుతున్నారు. మరి కొందరు ప్రైవేటుకు అమ్ముకుంటున్నారు.

**తరుగు పేరుతో దోపిడీ**

బస్తాకు మూడు కిలోలు తరుగు తీస్తేనే లారీలో ఎక్కిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెల్గటూర్ మండలం మొక్కట్రవ్ పేట్ లో ఓ రైతు పండించిన 380 బస్తాల ధాన్యాన్ని మిల్లర్లు వెనక్కి పంపారు.

దిక్కు తోచని స్థితిలో కొనుగోలు కేంద్రంలోనే టార్పాలిన్ కప్పి ధాన్యాన్ని సంరక్షిస్తున్నాడు ఆ కర్షకుడు. ముత్తునూరు గ్రామానికి చెందిన సంఘ గురువయ్య అనే రైతు 16 క్వింటాళ్ల ధాన్యానికి వచ్చే డబ్బుల్లో 32 వేల రూపాయలు కట్ చేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. సొసైటీలు, రైస్ మిల్లర్ల దోపిడీపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# విశాఖలో మాస్టర్ కి టీవీ ఛానల్ జనరల్ బాడీ సమావేశం...

### హాజరైన ప్రముఖ ఆడిటర్ ఆకుల చంద్రశేఖర్

### స్నేహ గ్రూప్ చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు





విశాఖపట్టణం (ప్రజాపాలన ప్రతినిధి ):బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా ఏర్పాటైన మాస్టర్ కి టీవీ ఛానల్ జనరల్ బాడీ సమావేశం విశాఖపట్నం లలిత నగర్ లో అల్లూరి సీతారామరాజు విజ్ఞానభవన్ లో జరిగింది. ఈ సమావేశంలో ప్రఖ్యాత ఆడిటర్ ఆకుల చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా, స్నేహ గ్రూప్ చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు ప్రత్యేక అతిధిగా పాల్గొనగా,ఛానల్ బోర్డు ఆఫ్ డైరెక్టర్ లను ఎన్నుకోవడమే ఎజెండాగా ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ కి టీవీ ఛానల్ ప్రస్తుతం కేబుల్ నెట్వర్క్ నుండి త్వరలోనే శాటిలైట్ ఛానల్ గా తీసుకురావాలని పలువురు ఆకాంక్షించారు. షేర్స్ గురించి ఆకుల చంద్రశేఖర్ స్నేహ క్లబ్ మెంబర్స్ కి వివరించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ కటికల శివ భాగ్యారావు తో పాటు జి. కెన్ని బాబు, బి ప్రభాకర్, గురజాల శ్రీనివాస్ రావు, పి ఆర్ గాంధీ, ఎన్. సూర్య నారాయణ, మాస్టర్ కీ ఛానల్ సిబ్బంది పాల్గొన్నారు.







## టీ-హబ్‌కు దేశంలోనే అత్యుత్తమ అవార్డు..

### ట్విటర్‌లో అభినందనలు తెలియజేసిన కేటీఆర్

హైదరాబాద్: టీ-హబ్ మరో అరుదైన ఘనతను సొంతం చేసుకున్నది. దేశంలోనే అత్యుత్తమ మైనది అయిన నేషనల్ టెక్నాలజీ అవార్డ్-2023ని టీ-హబ్ సొంతం చేసుకున్నది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి టీ-హబ్ సీ ఈవో శ్రీనివాసరావు ఈ అవార్డును అందుకున్నారు. ఈ విషయాన్ని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ట్విటర్ ద్వారా పంచుకున్నారు. టీ-హబ్ నేషనల్ టెక్నాలజీ అవార్డు-2023ని సొంతం చేసుకోవడం తనకు చాలా సంతోషంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. అవార్డు గెలుచుకున్న టీ-హబ్ టీమ్‌కు అభినందనలు తెలియజేశారు. టీ-హబ్ దేశంలో అత్యుత్తమ టెక్నాలజీ ఇంక్యుబేటర్‌గా గుర్తింపు పొందినదని మంత్రి తెలిపారు.

## త్వరలో హైదరాబాద్‌లోనే

# ఐఫోన్‌ల తయారీ..

### మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ఫాక్స్‌కాన్ కంపెనీ భూమిపూజ





హైదరాబాద్: తైవాన్‌కు చెందిన ఐఫోన్‌లు, ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల తయారీ సంస్థ ఫాక్స్‌కాన్ తెలంగాణలో కంపెనీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ఫాక్స్‌కాన్ ప్రతినిధులతో కలిసి కంపెనీ నిర్మాణానికి నేడు ఉదయం పదిన్నర గంటలకు భూమిపూజ చేయనున్నారు. రూ. 1,656 కోట్ల పెట్టుబడితో రంగారెడ్డి జిల్లాలోని కొంగరకలాన్ గ్రామంలో ఫాక్స్‌కాన్ కంపెనీ నిర్మాణం చేపడుతున్నారు. టీఎస్ఐఐసీ ఆధ్వర్యంలో దీనికి సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. ఈ కంపెనీ నిర్మాణం పూర్తయితే సుమారు 35 వేల మందికిపైగా స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. తెలంగాణలో కంపెనీ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరిన వెంటనే ఫాక్స్‌కాన్ సంస్థ అందుకు అంగీకరించింది. దాంతో రాష్ట్ర సర్కారు కంపెనీ ఏర్పాటు కోసం ఫాక్స్‌కాన్ సంస్థకు 196 ఎకరాల భూమిని కేటాయించింది. కాగా, నేడు కంపెనీ భూమిపూజకు మంత్రి కేటీఆర్ హాజరవుతుండటంతో కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పరిశీలించారు. కలెక్టర్ కార్యాలయంలో ఫాక్స్‌కాన్ సంస్థ ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. రేపటి భూమిపూజకు సంబంధించిన విషయాలపై వారితో చర్చించారు. కంపెనీ ప్రాంగణంలో నిర్మించబోయే రోడ్లు, ఇతర భవనాల మ్యాప్‌లను కూడా ఎమ్మెల్యే పరిశీలించారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి తారక రామారావు, ఫాక్స్‌కాన్ టెక్నాలజీస్ గ్రూప్ ఛైర్మన్ యంగ్ ల్యూ తోపాటు మంత్రి సబితా రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే తదితరులు కార్యక్రమంలో పాల్గొంటారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల తయారీలో ప్రపంచంలోనే అత్యంత ప్రఖ్యాతిగాంచిన సంస్థ ఫాక్స్‌కాన్. సుమారు 70శాతం యాపిల్ ఐఫోన్లు ఫాక్స్‌కాన్ కంపెనీయే తయారు చేస్తుండడం గమనార్హం. యాపిల్ సంస్థ నుంచి ఇప్పటికే ఫాక్స్‌కాన్‌కు భారీ ఆర్డర్ రావడంతో వచ్చే ఏడాది చివరికల్లా ఉత్పత్తి ప్రారంభించాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకున్నది.

## ఆరోగ్య తెలంగాణే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం: బోయినపల్లి వినోద్‌కుమార్



హైదరాబాద్: ఆరోగ్య తెలంగాణే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమూ, తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు తమ వంతు కృషి చేయాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవన సముదాయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ (తానా) కార్యాలయాన్ని వినోద్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆరోగ్య తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని, అందుకోసం ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ మంజూరు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని అన్నారు. వైద్యం, ఆరోగ్యం, విద్య ప్రభుత్వ ప్రధాన అజెండా అని, ఆ దిశలోనే ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని వినోద్ కుమార్ తెలిపారు. అనంతరం తానా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వీ రాకేష్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎంవీ ప్రసాద్, వైస్‌చైర్మన్ డాక్టర్ సీహెచ్ జగన్‌మోహన్‌రావు ఆధ్వర్యంలో వినోద్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు.

## భారత్‌లో యూనిఫామ్ సివిల్ కోడ్ అమలు చేస్తం: అసోం సీఎం



కరీంనగర్: తెలంగాణలో రజాకార్ల రాజ్యం నడుస్తోందని.. రామ రాజ్యం ఏర్పాటే తమ లక్ష్యమని అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ అన్నారు. కరీంనగర్ లో హిందూ ఏక్తాయాత్రలో పాల్గొన్న ఆయన.. రాష్ట్రంలో రామరాజ్యం రాబోతుందని చెప్పారు. ఓవైసీ బెదిరింపులకు ఎవరూ భయపడబోరని.. ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తానని సవాల్ విసిరారు. ఓవైసీ ఇంట్లోకి కూడా వస్తా ఏం చేస్తాడో చూస్తానన్నారు. బీఆర్ఎస్, ఎంఐఎంలు ఒక్కటేనని విమర్శించారు. అసోంలో 6 వేల మదర్సాలనూ బంద్ చేయించామని.. వచ్చే ఏడాది మరో 1000 మదర్సాలనూ మూసివేస్తామన్నారు. ధనిక రాష్ట్రం అయిన తెలంగాణలో పెట్రోల్, డీజిల్ ధరలు అధికంగా ఎందుకున్నాయని ప్రశ్నించారు హిమంత బిశ్వ శర్మ. అసోంలో లీటర్ డీజిల్ 92 రూపాయలే ఉ ందన్నారు. తెలంగాణలో ఉద్యోగులకు జీతాలివ్వడం లేదని.. బీజేపీ ప్రభుత్వం రాగానే ఒకటో తారీఖునే జీతాలిస్తామని.. భారీగా ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పారు. తెలంగాణ సర్కార్ పేరు ఢిల్లీలో మారుమోగుతోందని.. బీఆర్ఎస్ పెద్దలు లిక్కర్ దందాలు చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి వీఆర్ఎస్ తప్పదన్నారు. భారత్ లో సివిల్ కోడ్ యూనిఫామ్ అమలు చేస్తామని హిమంత బిశ్వ శర్మ అన్నారు. భారత్ ను ఎవ్వరూ భయపెట్టలేరని.. జమ్మూకశ్మీర్ లో 370 ఆర్టికల్ ను రద్దుచేశామని చెప్పారు.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

మాస్టర్ కీ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే | జై భీమ్ | జై బహుజన | జై భారత్

# సింగరాయపాలెంలో హనుమాన్ జయంతి

**ఏలూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం..**



కొనిజర్ల, మే 14 (ప్రజాపాలన న్యూస్):ఖమ్మంజిల్లా కొనిజర్ల మండలం సింగరాయపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న వందలఏళ్ల క్రితం నుంచి ఉన్న అతి పురాతన దక్షిణముఖ ఆంజనేయస్వామి విగ్రహము వద్ద ఆదివారం హనుమాన్ జన్మదినోత్సవాన్ని వైభవపేతంగా కన్నులపండుగగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్, స్థానిక నేత ఏలూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాట్లను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలుఅందరూ పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని పూజారులు ప్రత్యేక హెూమాలు చేశారు. గణపతి పూజ, వైదిక పుణ్యాహవచన, అఖండ స్థాపన, స్వామివారికి పంచామృత అభిషేకము, తమలపాకులతో అర్చన, మండపారాధన, లక్ష్మీ గణపతి హెూమము, రుద్ర హెూమము, హనుమత్ హెూమము,వాస్తు హెూమము,నరగోష హెూమము, నవగ్రహ శాంతి హెూమము నిర్వహించారు. స్థానిక ప్రజలతోపాటు చుట్టుపక్క గ్రామాల భక్తులు, మహిళలు చిన్నారులు, కుటుంబ సమేతంగా హాజరై హనుమాన్ కు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మట్ట శ్రీను అలవాల తిరుమల, కాశీ మాల వెంకటి బాలయ్య, నడికుప్పుల రమేష్ లగడపాటి నవీన్ అంగడి కృష్ణ గోగుల బ్రహ్మం మాడుగుల వెంకటి నాగేశ్వరరావు పాల్గొన్నారు తెలపుట్లా నాగేశ్వరరావు పరస గాని బాబురావు పరస స్వామి పరిటాల వీరభద్రం సురభి నాగేశ్వరరావు పరీక్ష కృష్ణ వనిగళ్ళ ఎల్లయ్య దుగ్గినేని రామారావు పాల్గొన్నారు.

## డివిజన్‌లోని శాంతి నగర్ కాలనీ పార్క్ సందర్శించిన కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం మే తేది 14 ప్రజాపాలన ప్రతినిధి: హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి నేడు కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు డివిజన్లోని శాంతినగర్ టౌన్ షిప్ కాలనీ పార్క్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు పార్క్ లో చెట్లు, చెత్తాచెదారం పేరుకుపోవడం వల్ల వేసవి కాలంలో పిల్లలు ఆడుకోవడానికి ఇబ్బందిగా మారిందని, అదేవిధంగా పార్క్ చుట్టూ వాకింగ్ ట్రాక్ కూడా ఏర్పాటు చేయాలని కోరగా, వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్ మాట్లాడిన కార్పొరేటర్ పార్క్ మొత్తం శుభ్రం చేయించాలని తెలపడం జరిగింది. అంతేకాకుండా పార్క్ చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు కోసం సంబంధిత అధికరాలతో సమక్షించి సాధ్యమైనంత త్వరగా పార్క్ ఆధురీకరణ కోసం కృషి చేస్తాం మని కాలనీ వాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో అయ్యా కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలను ప్రారంభించిన సర్పంచ్ సుధాకర్ రెడ్డి



ఎర్రుపాలెం మే 14 ఆదివారం (ప్రజా పాలన ప్రతినిధి): మండల పరిధిలోని రాజుల దేవరపాడు గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా రెండు జిల్లాల స్థాయి కబడ్డీ పోటీలను స్థానిక గ్రామ సర్పంచ్ వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. క్రీడాకారుల గురించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ప్రతిభను, ఆరోగ్యకరమైనటువంటి పోటీ తత్వంతో మీ టాలెంట్ను నిరూపించుకోవాలన్నారు. ఈ పోటీల్లో 35 టీములు పోటీ పడుతున్నట్లు తెలిపారు. రెండు జిల్లాలు అనగా ఖమ్మం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా స్థాయిలో కబడ్డీ పోటీలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు,కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండారు నరసింహారావు, గూడూరు రమణారెడ్డి, పెద్దలు దుద్దుకూరు చెన్నయ్య ,లక్కిరెడ్డి, బుసిరెడ్డి ,పొదిలి శివ నాగరాజు, కమిటీ సభ్యులు కిట్టు, శివరామకృష్ణ, కోదండరామిరెడ్డి, కనిష్క రెడ్డి ,క్రీడాకారులు ,గ్రామ ప్రజలు, ఆసక్తి కలిగిన క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలి

**ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి**



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):కాంట్రాక్టు ఉద్యోగస్తులను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చి కొంతమందిని మాత్రమే రెగ్యులరైజ్ చేస్తూ యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకులను నిర్లక్ష్యం చేయడం తగదన్నారు తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకుల అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎ. పరశురామ్.సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టు డిగ్రీ, పాలిటెక్నిక్, జూనియర్ కళాశాలల లెక్చరర్ల సర్వీసులను ప్రభుత్వం క్రమబద్ధీకరించిందని, యూనివర్సిటీ యాక్ట్ ప్రకారం తమను రెగ్యులరైజ్ చేయాలని, ఇతర రాష్ట్రాలలో యూనివర్సిటీ అధ్యాపకులు రెగ్యులరైజ్ చేయడం లో రాని యు జి సి అడ్డంకి తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఎలా వస్తుందని ప్రశ్నించారు.ఒక ప్రొఫెసర్ జీతంలో ముగ్గురు కాంట్రాక్టు ఉపాధ్యాయులం పనిచేస్తున్నామని,కొంతమంది విసి లు తమను రెగ్యులరైజ్ చేయకుండా అడ్డుపడుతున్నారని,తెలంగాణ ఉద్యమంలో తాము వెన్నంటి ఉన్నామని, 2000 మంది కుటుంబాలను ఆదుకోవాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు డాక్టర్ వెంకటేశ్వర్లు,దత్తు, శ్రీనివాస్, డాక్టర్.కర్ణాకర్, భూమయ్య, డాక్టర్ ఉపేందర్, డాక్టర్ వినీతా పాండే, డాక్టర్ రామేశ్వర్, డాక్టర్ మోడమ్ రవి తదితరులు పాల్గొన్నారు.

## సైదల్లిపురం నుంచి జమలాపురం వరకు ప్రారంభమైన కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర



మధిర మే 14 ప్రజాపాలన ప్రతినిధి:కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో అధికారంలోకి వస్తే జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సైదల్లిపురం గ్రామం నుంచి నడిచి వచ్చి తలనీలాలు సమర్పించుకుంటా నన్న సైదల్లిపురం సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు ఆదివారం ఉదయం 6 గంటలకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సైదల్లిపురం గ్రామం నుంచి పాదయాత్ర చేసుకుంటూ జమాలపురం వెంకటేశ్వర స్వామి గుడికి బయలుదేరారు.. ఈ పాదయాత్రను మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిసూరంసెట్టి కిషోర్‌లి ప్రారంభించారు.. ఈ సందర్భంగా లిసూరంసెట్టి కిషోర్‌లి మాట్లాడుతూ ఈ యుద్ధం ఆత్మగౌరవానికి, ఆత్మవంచనకు మధ్య జరిగినది. కర్ణాటక ప్రజలు న్యాయం వైపు నిలబడి బిజెపి పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పిన విధానం ఆనందదాయకం అన్నారు. ఇప్పుడు కర్ణాటక రేపు తెలంగాణ, గెలుపు మాత్రం కాంగ్రెస్ పార్టీదే నని,హస్తం ప్రజల నేస్తం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బోల్లెద్దు రాజేంద్ర,జమీల్ పాష, షేక్ జహంగీర్ ,నాగుల మీరా,కె రమేష్,సురం శెట్టి రమేష్, చిన్నోడు నెల్లూరి కమలాకర్‌లి మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి దేవాలయంలో రెండో వార్షికోత్సవ సందర్భంగా మహా అన్నదానం





మధిర మే 14 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శ్రీ దివ్య శిరిడి సాయి మందిరంలో హనుమాన్ జయంతి రెండో వార్షికోత్సవ సందర్భంగా మహా అన్నదానం కార్యక్రమం ఘనంగా నిర్వహించిన శ్రీ దివ్య శిరిడి సాయిబాబా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఉదయం నుంచి స్వామివారి అభిషేకాలు ప్రత్యేక పూజలతో దేవాలయం అలంకరణతో భక్తులు సహకారంతో అనేక రకాలుగా హెూమం ప్రత్యేక అలంకరణతో స్వామి కార్యక్రమాలు కనులు పండుగ వైభవంగా తెల్లవారుజాము నుండి మేళతాళాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ ట్రస్ట్ పబ్బతి రవికుమార్ వారి దంపతులచే పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం భక్తులకు తీర్థప్రసాదారాన్ని భారీ అన్నదానానికి నిర్వహించారు అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈరోజు హనుమాన్ జయంతి సందర్భంగా మా దేవాలయ రెండో వార్షికోత్సవం సందర్భంగా భక్తులందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు ప్రజలందరూ సుఖశాంతులతో ఆరోగ్యంతో ఉండాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రంగా హనుమంతరావు, దేవి శెట్టి రంగా, శ్రీహరి, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## బోనకల్ ఎస్టీ కాలనీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా విజయోత్సవ సంబరాలు





బోనకల్, మీ 14 ప్రజా పాలన ప్రతినిధి: కర్ణాటక ఎన్నికల ఫలితాలపై మండల వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్ , గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఎస్టీ కాలనీలో శనివారం రాత్రి సేవలాల్ జండా చౌరస్తానందు విజయోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలంగాణ లో కూడా కాంగ్రెస్ పార్టీ ఇదే విజయఢంకా మోగిస్తుందని అన్నారు.మత రాజకీయాలకు చోటు లేదని, బిజెపి నేతలు ఎంత ప్రచారం చేసినా కాంగ్రెస్ పార్టీ కి ఓటర్లు పట్టం కట్టారన్నారు. బీజేపీకి కాలం చెల్లిందని పేర్కొన్నారు. అవినీతి ప్రభుత్వాన్ని కర్ణాటక ప్రజలు గద్దె దింపారని వివరించారు.అలాగే తెలంగాణ రాష్ట్రంలో కూడా రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు చేస్తున్నారని, కర్ణాటక ఫలితాలు తెలంగాణలో కూడా పునరావృతం అవుతాయని, తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం అని సోనియమ్మ కలలు కన్న బంగారు తెలంగాణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్యా భద్రు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంతోటి వెంకటేశ్వర్లు, యార్లగడ్డ కృష్ణయ్య, ఎస్టీ కాలనీ కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ శ్రీను, బానోత్ వెంకటేశ్వర్లు, తాళ్లూరి వెంకటేశ్వర్లు, భూక్య బాలకృష్ణ, గుగులోతు చందు, బానోత్ స్వామి, ఆంగోత్ సైదా తదితరులు పాల్గొన్నారు.

## ఆత్కూరు ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర హనుమాన్ జయంతి సందర్భంగా మహా అన్నదానం



మధిర మే 14 ప్రజాపాలన ప్రతినిధి: ఆత్కూరు ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర హనుమాన్ జయంతి సందర్భంగా ఆదివారం మహా అన్నదానాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, శ్రీ రంగా వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ రంగా హనుమంతరావు, కళ్యాణ పుల్లారావు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిరిపురంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



మధిర మే 14 ప్రజాపాలన ప్రతినిధి:మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో అంగరంగ వైభవంగా ఎండోమెంట్ నిధులతో భక్తుల సహకారంతో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం పునర్ ప్రతిష్టించి ప్రారంభించిన తర్వాత మొదటి ఆంజనేయ స్వామి జయంతి ఉత్సవాలను ఆలయ నిర్మాణ నిర్వహణ కమిటీ ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి ఉత్సవాలకు జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎండోమెంట్ ద్వారా 40 లక్షల రూపాయలు భక్తాంజనేయ స్వామి దేవాలయానికి నిధులు మంజూరు చేయించిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజును ఈ సందర్భంగా ఆలయ నిర్వహణ నిర్మాణ కమిటీ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోని పూజారి అవధానుల రామకృష్ణ శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ నిర్వహణ, నిర్మాణ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పెద్ద ఎత్తున దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.


## ప్రజల వేసవి దాహార్తిని తీరుస్తున్న పుల్లఖండం మూర్తి





మధిర మే 14 ప్రజాపాలన ప్రతినిధి:మధిర మున్సిపాలిటీ పరిధిలోని తీవ్రమైన ఎండ తాకిడికి దాహం తో ఇబ్బంది పడుతున్న ప్రజల యొక్క దాహాన్ని తీర్చేందుకు మధిర వాస్తవ్యులు పుల్లఖండం మూర్తి క్లబ్ కాంప్లెక్స్ ఎదురుగా చల్లని మంచినీళ్లు ఏర్పాటు చేయటంతో పాటుగా వారంలో ఒకరోజు పట్టణ ప్రజలకు మజ్జిగను అందిస్తున్న వారి సేవలను పలువురు అభినందించారు. ప్రతి ఒక్కరికి తమకు చేతనైన సహాయాన్ని అందించడంలో ఎంతో ఆనందం ఉందని ఈ సందర్భంగా పుల్లఖండం మూర్తి అన్నారు. పట్నంలోని మునుముందు కూడా ఈ సేవలను కొనసాగించాలని మధిర పట్టణ ప్రజల ఆకాంక్షిస్తున్నారు.

## వివాహానికి హాజరైన కేసీఆర్



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి :శంషాబాద్ లోని జిఎంఆర్ ఆరేనా ఫంక్షర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆదివారం రోజు హాజరై ఆశీస్సులు అందించి ఈ వివాహం రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి వికారాబాద్ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ సునీత కుమార్తె మనిషా వరుడు హిమా దీప్ వివాహం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తరు పాల్గొని వివాహం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. కొ కొడంగల్ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి తదితరులు నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు అధికారులు అనాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాతృ దినోత్సవం సందర్భంగా భాగం సేవా ఫౌండేషన్ ప్రకటించిన ఎన్నారై భాగం రాకేష్



బోనకల్ మే 14 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని గోవిందపురం ఏ గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ భాగం రాకేష్ మాతృ దినోత్సవ సందర్భంగా భాగం సేవ ఫౌండేషన్ ప్రారంభిస్తున్నట్లుగా అమెరికా నుంచి రాకేష్ తెలియజేశారు. ఇంతకుముందు పలు గ్రామాల్లో అనేక సేవా కార్యక్రమాలు భాగం రాకేష్ నిర్వహించినారు. పలు గ్రామాల కు వీధి దీపాలు పంపిణీ చేయడంతో పాటు, చర్చిలకు మసీదులకు ఆర్థిక సహాయం అందించారు. కరోనా సమయంలో పలు కుటుంబాలకు చేయూతనిచ్చారు. మాతృ దినోత్సవ సందర్భంగా భాగం సేవా ఫౌండేషన్ ద్వారా పేదవారికి వైద్య ఖర్చులకి మరియు పేద విద్యార్థులకు చదువు కొరకు ఆర్థిక సహాయం చేయనున్నట్లు భాగం రాకేష్ తెలియజేశారు. రాకేష్ చేస్తున్న సామాజిక సేవలకు మండల ప్రజలు రాకేష్ కి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత





ఇబ్రహింపట్నం మే తేది 14 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహింపట్నం మండల పరిధిలోని నాగన్ పల్లిలో బి ఆర్ ఎస్ మండల నాయకులు చెరుకూరి రవీందర్ ఒక కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రాష్ట్ర ప్రజలకు చేయుతనిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తున్నారని ఆయన తెలిపారు. సీఎం బాటలోనే నడుస్తూ మన నియోజకవర్గాన్ని ముందుకు తీసుకుపోయే విధంగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అహర్నిశలు పాటుపడుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు భర్తల లింగస్వామి మి,52000, రూ పొడి మర్రి రమేశ్ కి 16000రూ సీఎం రిలీఫ్ ఫండ్ చేక్ అంద చేసిన బి ఆర్ ఎస్ మండల నాయకులు చెర్కూరి రవీందర్ . ఈ కార్యక్రమంలో నాగన్ పల్లి బి ఆర్ ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి నిట్టు ఐలయ్య, సీనియర్ నాయకులు కట్ట గణేష్, పి జంగయ్య, యుత్ నాయకులు డి చెందు,పి శేకర్, ఉపాధ్యక్షులు కే మల్లేశ్, ఆర్ మల్లేశ్, సుభాష్, ఉపేందర్,రాకేష్, నరేష్, కే జంగయ్ యువ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రెండు జిల్లాల స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించిన సర్పంచ్ వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి



ఎర్రుపాలెం :మండల పరిధిలోని రాజుల దేవరపాడు గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఆదివారం రెండు జిల్లాలు అనగా ఖమ్మం జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా స్థాయిలో కబడ్డీ పోటీలను ఆదివారం సర్పంచ్ వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ పోటీలో 35 టీములు పాల్గొన్నట్లు కమిటీ వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు బండారు నరసింహారావు, గూడూరు రమణారెడ్డి, గ్రామ పెద్దలు దుద్దుకూరు చెన్నయ్య, లక్కిరెడ్డి బూసిరెడ్డి, పొదిలి శివ నాగరాజు, కమిటీ సభ్యులు కిట్టు, శివకృష్ణ, కోదండరామిరెడ్డి, కనిష్క్ రెడ్డి,క్రీడాకారులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హిందూ ఏక్తా యాత్రకు తరలి వెళ్లిన బిజెపి శ్రేణులు

శంకరపట్నం మే 14 ప్రజాపాలన రిపోర్టర్:బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు



కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఆధ్వర్యంలో ఆదివారం కరీంనగర్ లో తలపెట్టిన హిందూ ఏక్తా యాత్రకు శంకరపట్నం మండలం నుండి ప్రజలు స్వచ్ఛందంగా యాత్రకు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. మండలంలోని అన్ని గ్రామాల యువకులు, ప్రజలు, మహిళలు భారీ సంఖ్యలో కరీంనగర్ తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్, బిజెపి మండల ఇన్చార్జ్ రంగు భాస్కరాచారి, మండల ప్రధాన కార్యదర్శి దాసరపు నరేందర్, దాసరి సంపత్ సతీష్, అనిల్, రమణారెడ్డి, రమేష్, అఖిల్ , శివ, అన్ని గ్రామాల బిజెపి నాయకులు హిందూ సోదరులు తరలివెళ్లారు.

# మరీదు నరసరావు సేవలు మరువలేనివి..

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవి



బోనకల్, మే 14 ప్రజాపాలన ప్రతినిధి:సిపిఐ సీనియర్ నాయకులు మోటమర్రి ఎంపీటీసీ సభ్యులు మరీదు నరసింహారావు సేవలు మరువలేనివని సిపిఐ కార్యవర్గ సభ్యులు బెజవాడ రవి కొనియాడారు. మోటమర్రి గ్రామంలో మరీదు నరసింహారావు ద్వితీయ సీపీఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో వర్ధంతి సభ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 సంవత్సరాల కాలం పాటు మోటమర్రి వార్డు సభ్యులుగా, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శిగా అటు గ్రామాఅభివృద్ధి కి ఇటు పార్టీ ఎదుగుదల కు ఆయన ఎనలేని కృషి చేశారన్నారు. గ్రామంలోని ప్రతి వ్యక్తితో మాట్లాడే చనువు ఆయనకు ఉందన్నారు. వంగాల బసవయ్య నాయకత్వంలో జరిగిన అనేక ప్రజా పోరాటాల్లో ఆయన పాలుపంచుకున్నాడని ఆయన గుర్తు చేశారు. బసవయ్య మరణానంతరం పార్టీ బాధ్యతను తన భుజస్కంధాలపై వేసుకుని ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేశారున్నారు. 2018 లో జరిగిన మోటమర్రి ఎంపీటీసీ ఎన్నికలలో సిపిఎం, కాంగ్రెస్, టీడీపీ మద్దతుతో ఎంపీటీసీగా అఖండ మెజారిటీ తో విజయం సాధించాన్నారు. కరోనా మహమ్మారి మారీదు నరసింహారావును మన నుండి దూరం చేయడం ప్రధాన కరమైన విషయమన్నారు. నిత్య స్మరణీయుడు వంగాల బసవయ్య అని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు కొనియాడారు. మోటామర్రి గ్రామ మాజీ సర్పంచ్, మాజీ సొసైటీ అధ్యక్షులు, సిపిఐ సీనియర్ నాయకులు బంగాల బసవయ్య 9వ వర్ధంతి సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ. వంగల బసవయ్య చిరస్మరణీయుడు అన్నారు. మోటమర్రి గ్రామ సర్పంచిగా, మోటమర్రి ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు గా, నీటి సహకార సంఘం అధ్యక్షులు గా మోటమర్రి గ్రామ ప్రజల అభివృద్ధికి బసవయ్య ఎంతో సేవ చేశాడనిఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. మోటామర్రి లిఫ్ట్ అధ్యక్షుడిగా ఉంటూ ప్రజలకు అనునిత్యం అందుబాటులోకి నీటి వస్తున్న కల్పించిన ఘనత వంగాల బసవయ్యదే అన్నారు. సహకార సంఘానికి నూతన భవనాన్ని నిర్మించడం కోసం ఆయన చేసిన కృషిమరువలేనిదన్నారు. గ్రామ అభివృద్ధి తో పాటు సిపిఐ ఎదుగుదలకు బసవయ్య అయన చేసిన సేవలు మరువలేనివి అన్నారు. మండల నాయకులు, బసవయ్య కుటుంబ సభ్యులు అయన స్తూపం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ శాఖ కార్యదర్శి బుర్రి నాగేశ్వరావు, నాయకులు వంగాల బ్రహ్మం, గుడిదే వెంకటేశ్వర్లు, మరీదు శ్రీను, మరీదు మల్లయ్య, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండగగా పెద్ద హనుమాన్ జయంతి



ఆసిఫాబాద్ జిల్లా మే 14 (ప్రజాపాలన,ప్రతినిధి) : జిల్లా కేంద్రంలోని ఉత్తర నది తీరాన కేస్లాపూర్ లో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ వీరాంజనేయ ఆలయంలో పెద్ద హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఆదివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు ఆలయ ప్రధాన అర్చకులు ఓజ్జల శిరీష్ శర్మ, ఢిల్లీ విజయ్ కుమార్ శర్మ, మంతెన ఉదయ్ శర్మ,లు రుద్ర సహిత అభిషేకం, హనుమాన్ అష్టోత్తరల పూజ, నవగ్రహ పూజ, పుష్పాంకరణ పూర్ణాహుతి, మంగళ హారతులు, మహా మంత్ర పుష్పము, పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ఆలయ కమిటీ చైర్మన్ (జడ్పీటిసి) అదిగెల నాగేశ్వర్ రావు, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ధర్మపురి వెంకటేశ్వర్లు, పిన్న వివేక్, ఎక్కిరాల శ్రీనివాస్, గుండ వెంకన్న, డాక్టర్ మధు, డాక్టర్ రమేష్, భక్తులు పాల్గొన్నారు.

## బైక్ మీద నుండి జారిపడి మహిళలకు గాయాలు



బోనకల్, మే 14 ప్రజాపాలన ప్రతినిధి: బైక్ మీద నుండి జారిపడి మహిళకు గాయాలైన సంఘటన మండలంలోని బోనకల్ క్రాస్ రోడ్డు వద్ద ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఎన్టీఆర్ కృష్ణాజిల్లా గంపలగూడెం మండలం ఊటుకూరు గ్రామానికి చెందిన పారా ప్రమీల (35)అనే మహిళ వత్సవాయి మండలం పెంటాల వారి గూడెం గ్రామంలో బంధువుల ఇంటి వద్ద శుభకార్యానికి వెళ్లి ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా బోనకల్ క్రాస్ రోడ్ వద్ద మహిళకు గాయాలయ్యాయి వెంటనే 108కి సమాచారం అందించగా సిబ్బంది అక్కడికి చేరుకొని కోట భానుసహన్, ఎం ఎం చక్రవర్తి ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స కొరకు మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## కారు బైక్ ఢీకొని వ్యక్తికి గాయాలు



బోనకల్, మే 14 ప్రజాపాలన ప్రతినిధి: కారు బైక్ ఢీకొని వ్యక్తికి గాయాలైన సంఘటన మండలంలోని ముష్టికుంట్ల గ్రామం వద్ద ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మధిర మండలం మడుపల్లి గ్రామానికి చెందిన కోడె ఉదయ్ కిరణ్(19) ఎంసెట్ ఎగ్జాం రాసేందుకు బైక్ పై ఖమ్మం వెళ్తుండగా ముష్టికుంట్ల గ్రామం దగ్గర ఎదురుగా వస్తున్నా కారు డికొని గాయాల ఛాతీ బాగం లో నొప్పితో బాధపడుతున్నాడు. స్థానికులు 108కి సమాచారం అందించగానే అక్కడికి చేరుకొని ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స కొరకు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి బాధితుడు ఉదయ్ కిరణ్ ఎంసెట్ ఎంట్రన్స్ ఎగ్జామ్ రాయలేని పరిస్థితిలో ఉన్నాడు.

## అనంతరాములు చిత్రపటానికి నివాళులర్పించిన కొండబాల



బోనకల్ మే 14 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని పెద్దబీరవల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చింతలచేర్వు అనంతరాములు ఇటీవలే గుండెపోటుతో మరణించగా ఆదివారం రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు,జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు లు ఆయన చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు బంధం శ్రీనివాసరావు,కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు,సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు, పెద్ద బీరువెల్లి గ్రామ సహకార సంఘం అధ్యక్షులు చింతలచెరువు కోటేశ్వరరావు,చింతకాని రైతూ సమన్వయసమితి అధ్యక్షులు మంకెన రమేశ్,గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యనమద్ది శ్రీనివాసరావు,కార్యదర్శి రెడ్డిబోయిన ఉద్దండు, నాయకులు ఉసికల సురేశ్,రావూరి మంగయ్య,గ్రామ మత్స్యశాఖ అధ్యక్షుడు ఆకం శ్రీనివాసరావు,రెడ్డిబోయిన వీరబాబు,పిట్టల దుర్గారావు తదితరులు నివాళి అర్పించారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో జడ్పీటిసి ప్రత్యేక పూజలు




శంకరపట్నం మే 14 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం ముత్తారం గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో హనుమాన్ జయంతినీ పురస్కరించుకొని ఆదివారం శంకరపట్నం జెడ్పీటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జెడ్పీటిసికి స్వామి వారి తీర్థ ప్రసాదాలను ఆశీర్వాదాలు అందించారు. అనంతరం ఆలయం వెలుపల నిర్మిస్తున్న 20 అడుగుల ఎత్తైన భారీ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి తో పాటు, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంట మైపాల్, టిఆర్ఎస్ నాయకులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కేశవపట్నంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



శంకరపట్నం మే 14 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలో శ్రీ హనుమాన్ దేవాలయంలో శ్రీ ఆంజనేయ స్వామి పెద్ద జయంతి పురస్కరించుకొని ఆదివారం స్వామివారికి అభిషేకం, ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ హనుమాన్ దేవాలయ కమిటీ ఆలయ వ్యవస్థాపకులు తనకు ఓంకారం ఆధ్వర్యంలో పారాయణం, భక్తి పాటలు భజన కార్యక్రమం నిర్వహించి, జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో హనుమాన్ దేవాలయం కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

**సోమవారం 15, మే 2023**

# మతోన్మాద ముసుగును తొలగిద్దాం..

ఈ తరుణంలో, నయా ఉదారవాద పెట్టుబడిదారీ విధానాల దాడి, సామ్రాజ్యవాద ఆధిపత్య వాదానికి వ్యతిరేకంగా మన గొంతును వినిపించడంలో ఏమాత్రం విఫలం కాకూడదు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గం ఈ దారుణమైన దాడులను పోరాటాల ద్వారా ఎదుర్కొంటున్నది. కార్మికుల హక్కులు, జాతీయ సార్వభౌమాధికారంపై జరిగే దాడులతో సామ్రాజ్యవాద ఆధిపత్య దాడులకు గల సంబంధాన్ని బహిర్గతం చేయాలి. శ్రామిక ప్రజల మనస్సులలోకి చొరబడుతున్న మతతత్వ విభజిత శక్తుల విషపూరిత దాడి కార్మికవర్గ ఐక్యతకు ఒక పెద్ద సవాలుగా మారింది. మతతత్వ శక్తుల ఈ కుట్రపూరిత చర్యలు కార్మికులు, సామాన్య ప్రజలపై హిందూత్వ సైద్ధాంతిక ప్రభావాన్ని తీవ్రంగా వేస్తున్నాయి. నిజానికిదంతా కార్పొరేట్లు, మతశక్తులు కుమ్మక్కై నయా ఉదారవాద విధానాల ద్వారా కార్మిక వర్గ, సామాన్య ప్రజల హక్కులు, జీవితాలపైన, జీవనోపాధి పైన నిరాఘాటంగా దాడి జరపటానికి వేసుకున్న ముసుగు మాత్రమే. అందువల్ల మతోన్మాద భావజాలానికి, సమాజంపై దాని విషపూరిత దాడికి వ్యతిరేకంగా కార్మికోద్యమం అన్ని స్థాయిల్లో పోరాటాన్ని నిరంతరంగా నిర్వహించాల్సి వుంది. నయా ఉదారవాద విధాన పాలనను ఎదుర్కోవటానికి, ఓడించడానికి చేసే పోరాటంలో వర్గ ఐక్యతను కాపాడుకోవడం, విస్తృతం చేయడం మన కీలకమైన కర్తవ్యం. ప్రత్యేకించి దేశ రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాలలో మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం – ఇతర రాష్ట్రాలలోని డబుల్ ఇంజిన్ సర్కార్ల దుందుడుకు చర్యలకు అడ్డుకట్ట వేసేందుకు ఇది అత్యవసరం.

బ్రిటీష్ వలస పాలనకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో కార్మికులు పెద్దఎత్తున భాగస్వాములయ్యారు. భారతదేశం అనే ఆలోచన దాని బహుళత్వంతో ఉద్భవించింది. స్వాతంత్ర్యం, సమానత్వం మరియు సౌభ్రాతృత్వం అనే భావనలపై ఆధారపడిన భారత లౌకిక ప్రజాతంత్ర గణతంత్ర రాజ్యాంగం రూపుదిద్దుకుంది. హిందూ మత రాజ్యం అనే సిద్ధాంతం వెనుక ఉన్న ఆర్ఎస్ఎస్, దాని సంస్థలు ఓడిపోయాయి. కానీ ఇప్పుడు అదే అనాగరిక మతతత్వ శక్తులు మన గడ్డపై మళ్లీ పూర్తి స్థాయిలో విజృంభిస్తున్నాయి. ప్రజల మధ్య చిచ్చుపెట్టి విభజించటానికి ప్రయత్నిస్తున్నాయి. దీనిని మనం సమగ్రంగా అర్థం చేసుకోవటంతో పాటు దీనికి వ్యతిరేకంగా పోరాడాలి. ఈ తరుణంలో, నయా ఉదారవాద పెట్టుబడిదారీ విధానాల దాడి, సామ్రాజ్యవాద ఆధిపత్య వాదానికి వ్యతిరేకంగా మన గొంతును వినిపించడంలో ఏమాత్రం విఫలం కాకూడదు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గం ఈ దారుణమైన దాడులను పోరాటాల ద్వారా ఎదుర్కొంటున్నది. కార్మికుల హక్కులు, జాతీయ సార్వభౌమాధికారంపై జరిగే దాడులతో సామ్రాజ్యవాద ఆధిపత్య దాడులకు గల సంబంధాన్ని బహిర్గతం చేయాలి. భారతదేశ స్వాతంత్ర్యం యొక్క 75వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భమిది. ఈ సమయంలో దేశ సార్వభౌమాధికారం, భారత ఆర్థిక వ్యవస్థ స్వావలంబన విషయమై పాలనా యంత్రాంగం పూర్తిగా రాజీ పడడాన్ని మనం చూస్తున్నాము. పెట్టుబడిదారీ వ్యవస్థలో కొనసాగుతున్న సంక్షోభం అది మరింత తీవ్రతరం కావడానికి దోహదపడుతోంది. ఫలితంగా పారిశ్రామిక, సేవా రంగాల్లో స్తబ్దత ఏర్పడింది. కార్మికులపై దోపిడీ, ఒత్తిడి పెరుగుతున్నాయి. జాతీయ సగటు వేతనాల వాటా 30 శాతం నుండి 10 శాతానికి తగ్గింది. 30 శాతం అయితే పెట్టుబడిదారుల లాభం 10 శాతం నుండి 39 శాతానికి పెరిగింది. కార్మికులను తగ్గించడం, ఆటోమేషన్, కృత్రిమ మేధస్సు వినియోగం పెరగడం కారణంగా ఉపాధి సంబంధాల పునర్నిర్మాణానికి దారితీస్తోంది. నిరుద్యోగం తీవ్రమవుతోంది. సాధారణ ప్రజలపై పరోక్ష పన్నుల భారం పెరుగుతోంది. మౌలిక ఆస్తులు, సహజ వనరులపై భారీ అద్దెలు, పన్నులు విధించబడుతున్నాయి. అదే సమయంలో కార్పొరేట్/ పెద్ద వ్యాపారాలపై ప్రత్యక్ష పన్నులను భారీగా తగ్గించడంతోపాటు వివిధ రాయితీలు, మినహాయింపులు ఇవ్వబడ్డాయి. ఇది ఆత్మనిర్భర్ భారత్, ఆజాదీ కా అమత్ మహోత్సవ్, అమత్ కాల్ నినాదాల అసలు స్వరూపం.. 'శ్రమయేవ జయతే' నినాదం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌ల రూపంలో అపహాస్యం చేయబడుతోంది. రక్షణ దళాల కాంట్రాక్టీకరణ ఒప్పందాలు– అగ్నిపథ్ పథ్ పథకం 'భారత్ మాతా కి జై' నినాదం యొక్క స్వభావానికి అద్దం పడుతోంది. జాతీయ ఆస్తులను విక్రయించడానికి, ప్రభుత్వ రంగ సంస్థలను, ఆర్థిక సంస్థలను ప్రైవేటీకరించడానికి అన్ని ప్రయత్నాలూ నిరాటంకంగా జరుగుతున్నాయి. నీతి ఆయోగ్ యొక్క ప్రైవేటీకరణ ప్రణాళిక ఫలించలేదు. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ క్రోనీలకు అప్పగించడానికి, మొత్తం ఆర్థిక వ్యవస్థపై గుత్తాధిపత్య నియంత్రణతో కార్పొరేట్ వర్గానికి ప్రయోజనం చేకూర్చడం కోసం ఉద్దేశించినదే నేషనల్ మోనటైజేషన్ పైప్‌లైన్ (ఎన్ఎమ్‌పి).నిరంతర కార్మిక వర్గ ప్రతిఘటన మరియు ధిక్కరణ పోరాటాల కారణంగా 2 నుండి 3 సంవత్సరాలుగా లేబర్ కోడ్‌ల ముసాయిదాను నోటిఫై చేయలేకపోయింది. వ్యక్తిగత కార్మిక చట్టాలకు సవరణల ద్వారా కోడ్‌ల నిబంధనలను అక్రమంగా అమలు చేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. పారిశ్రామిక ఉపాధి స్టాండింగ్ ఆర్డర్ల చట్టానికి సవరణలు చేయడం ద్వారా స్థిర కాల ఉపాధి, పని గంటలను పెంచడం, ప్రతి త్రైమాసికానికి ఓవర్‌టైమ్ పని గంటల పెంపు, కర్మాగారాల చట్టానికి సవరణల ద్వారా రాత్రి షిఫ్టులలో మహిళా కార్మికులను నియమించడం, 3 షిఫ్టులకు బదులుగా 2 షిఫ్టులు మొదలైన పద్ధతులు ఇప్పటికే కర్ణాటకలో అమలు చేస్తోంది. 200కు పైగా భారీ మరియు 1000 చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు చెందిన దాదాపు 10 లక్షల మంది కార్మికులు దీనికి వ్యతిరేకంగా మార్చి 23వ తేదీన ఒక రోజు సమ్మె చేశారు. ఈ నయా ఉదారవాద విధానాలపై ప్రజల ఆగ్రహాన్ని మళ్లించేందుకు, మైనారిటీలను లక్ష్యంగా చేసుకుని జైళ్లలో పెట్టడం, బెయిల్ పొందే అవకాశం లేని అభియోగాలు మోపడం, ఉద్యమకారులను ఆందోళనకారులుగా, దేశద్రోహులుగా చిత్రిస్తూ ప్రచారం చేయడం, రాజ్యంలో అంతర్రాష్ట్ర శత్రుత్వాలు సృష్టించడం వంటివి జరిగాయి. సిఎఎ, ఎన్ఆర్‌సి, ఎన్‌పిఆర్, ట్రిపుల్ తలాక్, హిజాబ్, అజాన్, హలాల్, గొడ్డు మాంసం, గోవధ వ్యతిరేక, మత మార్పిడి వ్యతిరేక చట్టాలు, సాధారణ పౌర నియమావళి, రామ మందిర నిర్మాణం, కాశీ, మధుర సమస్యలు, మైనారిటీల హత్యలు, అంజనాద్రి (హనుమంతుని జన్మస్థలం), పాఠ్యాంశాలలో విషపూరిత ద్వేషపూరిత ప్రచారాన్ని నిరంతరంగా వ్యాప్తి చేయడంతో మత విద్వేషాలు వ్యాప్తి చేస్తున్నారు. కార్పొరేట్– మతతత్వ శక్తుల ప్రయోజనాలకు అనుగుణంగా కొత్త విద్యా విధానం రూపొందించబడింది. అదే సమయంలో భారత రాజ్యాంగ ప్రాథమిక పునాదులకు విరుద్ధంగా హిందూ, హిందీ, హిందుస్తానీ నినాదాలతో గోల్వాల్కర్ కథనాల ఆర్ఎస్ఎస్ భావనకు అనుగుణంగా నిర్దిష్ట సామాజిక ఇంజనీరింగ్ చేయబడింది. వర్ణాశ్రమ ధర్మం, సాంఘిక వివక్ష మరియు అంటరానితనంపై ఆధారపడిన మను స్మృతిని పాలనా విధానంలో చొప్పించటానికి ప్రయత్నం జరుగుతోంది. ఇది దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన తరగతులు, మహిళలపై పెరుగుతున్న దాడుల ద్వారా వ్యక్తమవుతోంది. ప్రజలను తమకు అనుకూలంగా మార్చుకోవడానికి, వారి లక్ష్యమైన "హిందూ రాష్ట్ర"ను సాధించడానికి ప్రయత్నిస్తున్నది.

# పెరుగుతున్న చైనా పలుకుబడి- తగ్గుతున్న అమెరికా పెత్తనం !



చైనా నిజంగా సూడాన్‌లో వైరి పక్షాల మధ్య రాజీ కుదుర్చుతుందా లేదా అన్నది అనేక అంశాల మీద ఆధారపడి ఉంది. సంక్లిష్టత రీత్యా అది అంత తేలిక కాకపోవచ్చు. సూడాన్ పరిణామాలను గమనించినపుడు అక్కడ భద్రతా దళాల మధ్య హింసాకాండ ప్రబలటవే అమెరికా పెత్తనం దిగజారుడుకు ఒక నిదర్శనం అని, అది ఇటీవల జరుగుతున్న పరిణామాల్లో భాగమే అని కొందరు చెబుతున్నారు. శివుడి ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు అన్నట్లుగా అమెరికా, దాని అనుచరులుగా ఉన్న ఇతర పశ్చిమ దేశాల ప్రమేయం లేకుండా ప్రపంచంలో ఏదీ జరగదని బలంగా ఉన్న నమ్మకం సడలుతున్నది. ఈ దేశాల నేతలు ఊహించని పరిణామాలు చోటు చేసుకోవటం, అవి పెద్దన్న అమెరికా ప్రమేయం లేకుండా జరగటం పెద్ద చర్చగా మారింది. ఆఫ్రికాలోని కీలక దేశమైన సూడాన్‌లో పారా మిలిటరీ–మిలిటరీ మధ్య కొనసాగుతున్న అంతర్యుద్ధంలో ఇప్పటి వరకు ఆరు వందల మందికి పైగా మరణించగా ఐదు వేల మంది గాయపడినట్లు వార్తలు. గురువారం నాటికి 27 రోజులుగా ఘర్షణ సాగుతోంది. అమెరికా మార్గదర్శకత్వంలో సూడాన్ మిలిటరీ– పారామిలిటరీ మధ్య రంజాన్ మాసంలో కుదిరిన ఒప్పందాలు విఫలమయ్యాయి. దీంతో అక్కడ శాంతి, భద్రతలు భగం కావటానికి కారకులైన వ్యక్తుల మీద ఆంక్షలు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ప్రకటించాడు. తరువాత వైరి పక్షాల మధ్య రాజీ కుదిర్చేందుకు చైనా రంగంలోకి దిగుతుందా అన్న చర్చ మొదలైంది. మిలిటరీకి అమెరికా, ఇతర పశ్చిమ దేశాల మద్దతు ఉండగా పారామిలిటరీకి పశ్చిమాసియా, మధ్యప్రాచ్యం లోని కొన్ని దేశాల మద్దతు ఉంది. సంక్లిష్టమైన ఈ వివాదంలో చైనా ఏ పక్షమూ వహించటం లేదన్న ఒక్క సానుకూల అంశం తప్ప సయోధ్య కుదుర్చటం, కుదరటం అన్నది అంత తేలిక కాదు. ఆఫ్రికా సమస్యలను ఆఫ్రికాయే పరిష్కరించుకోవాలి అన్న ఆఫ్రికా యూనియన్ వైఖరిని గౌరవిస్తున్న చైనా ఏ దేశ వివాదంలోనూ ఒక పక్షం వైపు మొగ్గలేదు. ఆఫ్రికాలో పశ్చిమ దేశాల భూ సంబంధ రాజకీయాలకు బలైన దేశాల్లో సూడాన్ ఒకటి. బ్రిటీష్ వలస పాలన నుంచి 1956లో విముక్తి పొందిన తరువాత అక్కడ శాంతి లేదు. అంతకు ముందు ఈజిప్టు ఆక్రమణలో తరువాత బ్రిటీష్ ఏలుబడిలో ఉన్నపుడు దక్షిణ, ఉత్తర సూడాన్ ప్రాంతాలుగా ఉంది. బ్రిటీష్ వారు వైదొలగుతూ ప్రజాభిప్రాయంతో నిమిత్తం లేకుండా రెండు ప్రాంతాలను ఒకే దేశంగా చేశారు. అప్పటి నుంచి దక్షిణ సూడాన్ పౌరులు ప్రభుత్వంలో తమ ప్రాతినిధ్యం పెరగాలని, తమ ప్రాంతానికి స్వయం ప్రతిపత్తి ఇవ్వాలన్న డిమాండ్‌ను ముందుకు తెచ్చారు. అందుకు నిరాకరించటంతో అంతర్యుద్ధం ప్రారంభమైంది. మధ్యలో పది సంవత్సరాలు తప్ప 1956 నుంచి 2005 వరకు అది కొనసాగి ఐదు నుంచి పది లక్షల మంది ప్రాణాలు తీసుకుంది. 2011లో దక్షిణ సూడాన్ స్వతంత్ర దేశంగా అవతరించింది. అవిభక్త సూడాన్‌లో, తరువాత పదకొండు మిలిటరీ కుట్రలు, తిరుగుబాట్లు జరిగాయి. అంతర్యుద్ధంలో పాలకులు కిరాయి మూకలను సమీకరించి డార్ఫర్, ఇతర ప్రాంతాల్లో ప్రజా ఉద్యమాన్ని అణచివేశారు. తరువాత వాటిని 2013లో పారామిలిటరీగా మార్చారు. ఇటీవలి అధికార పంపిణీలో మిలిటరీ నేత, పారామిలిటరీ నేతలు ఇద్దరూ ఒకరి తరువాత ఒకరు అధికార వ్యవస్థను ఆక్రమించారు. పారామిలిటరీని మిలిటరీలో ఎప్పుడు విలీనం కావించాలన్న అంశంపై ఒప్పందానికి భిన్న భాష్యాలు చెప్పి అధికారం కోసం జరిగిన కుమ్ములాటల కారణంగా రెండింటి మధ్య అంతర్యుద్ధం మొదలైంది. జనం నలిగిపోతున్నారు. అణచివేతలో ఇద్దరూ ఇద్దరే. సూడాన్‌లో వర్తమాన పరిణామాలను చూస్తే ఏడు లక్షల మంది పౌరులు నిర్వాసితులైనట్లు ఐరాస సంస్థ వెల్లడించింది. రాజధాని ఖార్టూమ్ పరిసర ప్రాంతాల మీద విమానదాడులు కొనసాగుతున్నాయి. దీంతో ఆ ప్రాంతాలన్నీ ఖాళీగా ఉన్నాయి.మరోవైపు అమెరికా–సౌదీ ప్రతిపాదన మేరకు సౌదీ అరేబియాలోని జెడ్డా నగరంలో మిలిటరీ–పారా మిలిటరీ ప్రతినిధుల మధ్య తొలిసారిగా ముఖాముఖీ కాల్పుల విరమణ చర్చలు జరుగుతూనే ఉన్నాయి. సూడాన్ లోని అనేక ప్రాంతాల్లో ఆకలి కేకలు ప్రారంభమైనట్లు వార్తలు. బ్యాంకులు, ఏటిఎంలు పని చేయటం లేదు. చమురు కొరత, ధరల పెరుగుదలతో జనం సతమతమౌతున్నారు. రాజధానిలో ఎక్కువ ప్రాంతాలు పారా మిలిటరీ ఆధీనంలో ఉన్నాయి. వారిని దెబ్బతీసేందుకు మిలిటరీ వైమానిక దాడులు జరుపుతున్నది. రాజధానిలో కాల్పుల విరమణకు పారామిలిటరీ (ఆర్ఎస్ఎఫ్) అంగీకరించకుండా ఒప్పందం కుదిరే అవకాశం లేదని మిలిటరీ అధికారి అల్ బుర్హాన్ చెప్పాడు. ఆర్ఎస్ఎఫ్ పౌరులను రక్షణగా చేసుకుందని, సేవా కేంద్రాలను ఆక్రమించిందని ఆరోపించారు. విమానాలను కూల్చివేసేందుకు పారా మిలిటరీ క్షిపణులను సంధిస్తున్నట్లు వార్తలు. చైనా నిజంగా సూడాన్‌లో వైరి పక్షాల మధ్య రాజీ కుదుర్చుతుందా లేదా అన్నది అనేక అంశాల మీద ఆధారపడి ఉంది. సంక్లిష్టత రీత్యా అది అంత తేలిక కాకపోవచ్చు. సూడాన్ పరిణామాలను గమనించినపుడు అక్కడ భద్రతా దళాల మధ్య హింసాకాండ ప్రబలటవే అమెరికా పెత్తనం దిగజారుడుకు ఒక నిదర్శనం అని, అది ఇటీవల జరుగుతున్న పరిణామాల్లో భాగమే అని కొందరు చెబుతున్నారు. శివుడి ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు అన్నట్లుగా అమెరికా, దాని అనుచరులుగా ఉన్న ఇతర పశ్చిమ దేశాల ప్రమేయం లేకుండా ప్రపంచంలో ఏదీ జరగదని బలంగా ఉన్న నమ్మకం సడలుతున్నది. ఈ దేశాల నేతలు ఊహించని పరిణామాలు చోటు చేసుకోవటం, అవి పెద్దన్న అమెరికా ప్రమేయం లేకుండా జరగటం పెద్ద చర్చగా మారింది.

ఇరాక్ మీద దాడి చేసి అమెరికా చేతులు కాల్చుకుంది. ఇప్పుడు అక్కడ అమెరికా పలుకుబడి ఎంత అన్నది ప్రశ్నార్థకం. తరువాత ఆఫ్ఘనిస్తాన్ నుంచి అవమానకరంగా తాలిబాన్లకు సలాం కొట్టి బతుకు జీవుడా అంటూ ఎక్కడి ఆయుధాలను అక్కడే వదలి కట్టుబట్టలతో అమెరికా మిలిటరీ పారిపోవటం తెలిసిందే.అది శిక్షణ ఇచ్చిన మిలిటరీ కూడా అమెరికాను ఆదుకోలేకపోయింది. దీని అర్థం అమెరికా కథ ముగిసినట్లు కాదు. రెండు ప్రపంచ యుద్ధాల్లో మిగతా దేశాలతో పోల్చితే అమెరికా లాభపడింది తప్ప నష్టపోయింది లేదు. తిరుగులేని మిలిటరీ, ఆర్థిక శక్తిగా ఎదిగింది. ఐరోపా పునరుద్ధరణ పేరుతో 13 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టి నాటో మిలిటరీ కూటమి పేరుతో ఐరోపాను తన చక్రబంధంలో బిగించుకుంది. ఇతర ఖండాలను కూడా తన కౌగిలిలోకి తెచ్చుకొనేందుకుగాను 80 దేశాలలో 800 మిలిటరీ కేంద్రాలను ఏర్పాటు చేసుకుంది. అట్లాంటిక్ సముద్రంలో ఆరవ నౌకాదళాన్ని, పసిఫిక్–హిందూ మహా సముద్రంలో సప్తమ నౌకాదళం, పర్షియన్ గల్ఫ్‌లో పంచమ నౌకదళాన్ని మోహరించింది. అంటే అన్ని ఖండాల చుట్టూ త్రివిధ దళాలను మోహరించింది. దానికి గాను రకరకాల సాకులు చెబుతున్నది. ఇదంతా ఒక్క ముక్కలో చెప్పాలంటే కమ్యూనిజం, దానికి ఆలవాలంగా ఉన్న పూర్వపు సోవియట్ , వర్తమాన సోషలిస్టు చైనా, ఇతర సోషలిస్టు దేశాల పలుకుబడిని నిరోధించేందుకు అని ప్రపంచాన్ని నమ్మించింది. ఇంతటి శక్తి కలిగి ఉండి కూడా 1960,70 దశకాల్లో వియత్నాం కమ్యూనిస్టు మిలిటరీ, గెరిల్లాల చేతుల్లో చావుదెబ్బతిన్నది. ఆఫ్ఘనిస్తాన్‌లో తాను పెంచి పోషించిన తాలిబాన్ల చేతుల్లో అవమానాలపాలైంది. ఇప్పుడు ఉక్రెయిన్లో అక్కడి మిలిటరీ, కిరాయి మూకలకు ఆయుధాలు అందిస్తూ పరోక్షంగా పోరు సాగిస్తున్నది. అదే చైనాను చూస్తే ఆఫ్రికాలోని జిబౌటీలో అనేక దేశాలతో పాటు తాను కూడా ఒక సైనిక కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఇదిగాక మయన్మార్ బంగాళా ఖాతంలోని కోకో దీవుల్లో, సంకేతాలను పసిగట్టే ఒక కేంద్రాన్ని, తూర్పు తజికిస్తాన్, లావోస్, దక్షిణ చైనా సముద్రంలో ఒక ఆరు చిన్న మిలిటరీ పోస్టులను ఏర్పాటు చేసింది. అమెరికా తన మిలిటరీని చూపి ప్రపంచాన్ని భయపెడుతుంటే చైనా తన దగ్గర ఉన్న మిగులు డాలర్లను ప్రపంచంలో వివిధ దేశాల్లో మౌలిక సదుపాయాలు, ఇతర పథకాల మీద ఖర్చు పెడుతున్నది, రుణాలు ఇస్తున్నది. ఆర్థిక, మిలిటరీ, సాంకేతిక పరిజ్ఞాన రంగాల్లో ఎంతో ముందున్న తమ దేశం క్రమంగా తన పలుకుబడిని ఎందుకు కోల్పోతున్నదనే చర్చ అటు అమెరికాలోనూ ఇటు ప్రపంచంలోనూ రోజు రోజుకూ బలపడుతున్నది. సోవియట్ కూలిపోయి, కమ్యూనిస్టుల ప్రాబల్యం తగ్గగానే చరిత్ర ముగిసింది, పెట్టుబడిదారీ విధాన ప్రవాహానికి ఎదురు లేదు, ప్రచ్ఛన్న యుద్ధంలో తమదే గెలుపు అని అమెరికా ప్రకటించుకున్న తరువాత గడచిన మూడు దశాబ్దాల్లో చరిత్ర వేరే విధంగా నమోదౌతున్నది. అమెరికా విధాన నిర్ణేతలు, వ్యూహకర్తలు కలలో కూడా ఊహించని పరిణామాలు జరుగుతున్నాయి. అమెరికా ఆటకు అనుగుణంగా చైనా నడుచుకుంటుందని భావించి 1970 దశకంలో దాన్ని అసలైన చైనాగా గుర్తించారు. తరువాత 2001లో ప్రపంచ వాణిజ్య సంస్థలోకి అనుమతించారు. అప్పుడు చైనా విదేశీ మారక ద్రవ్య నిల్వలు కేవలం 200 బి.డాలర్లు మాత్రమే, అవి 2023 జనవరి నాటికి 3,379 బి.డాలర్లకు చేరాయి. ఇంత భారీ మొత్తం ఉంది కనుకనే అనేక దేశాల్లో పెట్టుబడులు పెట్టేందుకు చైనాకు అవకాశం వచ్చింది. వాటి కోసం మొహం వాచి ఉన్న దేశాలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నాయి. వందల కోట్ల డాలర్లను పెట్టుబడులు, అప్పుగా తీసుకుంటున్నాయి. ఎక్కడా మిలిటరీ కేంద్రాలను పెట్టటం లేదు గనుక దాని మీద అనుమానాలు కూడా లేవు. ఇస్లామిక్ దేశాల మధ్య షియా– సున్నీ విబేధాలను రెచ్చగొట్టి అన్ని దేశాలను తన అదుపులో ఉంచుకోవాలని చూసింది. చివరికి దానికి కూడా తెరపడింది. షియా ఇరాన్–సున్నీ సౌదీ అరేబియాలను చైనా దగ్గరకు చేర్చింది. ఆ ప్రాంతంలో కొనసాగుతున్న ఘర్షణలకు తెర పడేందుకు ఆ ఒప్పందం దోహదం చేస్తుందని భావిస్తున్నారు. ప్రాంతీయ, దేశాల అంతర్గత వివాదాలకు దూరంగా ఉండటమే చైనా పలుకుబడిని పెంచుతున్నవాటిలో ఒకటి.నాటోలో భాగంగా అమెరికాతో స్నేహం చేస్తూనే ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ ఇటీవలి బీజింగ్ పర్యటనలో మాట్లాడిన తీరు అమెరికాను బిత్తరపోయేట్లు చేసింది. తన వెనుక ఉన్న వారు ఎప్పుడేం చేస్తారో అన్న అనుమానాలను పెంచింది.

తైవాన్ అంశంపై అమెరికా బాటలో నడిచేది లేదని, చైనాతో వ్యూహాత్మక భాగస్వామ్య కలిగి ఉంటామని మాక్రాన్ చెప్పాడు. వందల కోట్ల లాభదాయక ఒప్పందాలను ఫ్రెంచి కంపెనీలకు సాధించటంలో మాక్రాన్ చొరవ చూపాడు. ఒక్క ఫ్రాన్సే కాదు జర్మనీ వైఖరి కూడా అలానే ఉంది. డాలరు పెత్తనానికి తెరదించాలన్న అభిప్రాయం రోజు రోజుకూ బలపడుతున్నది. నిజానికి అనేక దేశాల మీద ఆంక్షలు విధిస్తూ అమెరికా దాన్ని ముమ్మరం చేస్తున్నది. మొత్తం మీద చూసినపుడు నూతన ప్రపంచ వ్యవస్థ రూపుదిద్దు కుంటున్నది. అది అమెరికా– పశ్చిమ దేశాల కేంద్రంగా జరగటం లేదు. ఏక ధ్రువ కేంద్రానికి బదులు రెండు లేదా అంతకు మించి ఎక్కువ అధికార కేంద్రాలున్నపుడు దేశాలకు ఎంచుకొనే అవకాశాలు పెరుగుతాయి. 'సాయుధ వివాదాన్ని మరింతగా కొనసాగించటంలో రెండు శక్తులకు పరస్పర ప్రయోజనం ఉంది, దీన్ని సాకుగా చూపి పౌరశక్తులకు అధికారాన్ని బదలాయించకుండా చూస్తున్నాయని' సూడాన్ కమ్యూనిస్టు పార్టీ విదేశాంగ వ్యవహారాల కార్యదర్శి సాలె మహమ్మద్ సూడాన్ పరిణామాలపై చెప్పారు. ఈ వివాదంలో ఆర్ఎస్ఎఫ్‌కు మద్దతు ఇవ్వటం ద్వారా ఎఫ్ఎఫ్‌సి కూటమి తన విశ్వసనీయతను కోల్పోయిందని గతంలో ఆ సంస్థలో ఒక ప్రధాన భాగస్వామిగా ఉండి తరువాత వెలుపలికి వచ్చిన కమ్యూనిస్టు పార్టీ స్పష్టం చేసింది. ఈ సంక్షోభం నుంచి గట్టెక్కాలంటే విప్లవ కార్యాచరణకు తిరిగి ఉపక్రమించటం, ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పరచటం తప్ప మరొక మార్గం లేదని కూడా పేర్కొన్నది.

## దేవాలయాలలో ఆధ్యాత్మిక ప్రశాంతత

### వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్





వికారాబాద్ బ్యూరో 14 మే ప్రజాపాలన : దేవాలయాలలో ఆధ్యాత్మిక ప్రశాంతత లభిస్తుందని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. ఆదివారం మర్పల్లి మండల పరిధిలోని పట్లూరు గ్రామంలో సోమేశ్వర ఆలయంలో గణపతి సుబ్రహ్మణ్యస్వామి నవగ్రహ నందీశ్వర ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమానికి వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సోమేశ్వర ఆలయంలో ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆలయ పూజారి నరహరి పంతులు ప్రత్యేక పూజా కైంకర్యాలు నిర్వహించారు. వారి వెంట జడ్పీటీసీ పి. మధు, పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఇందిర అశోక్, ఉప సర్పంచ్ మోహిజ్,ఎంపీటీసీ మంజుల మహేష్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు అశోక్, మాజి సర్పంచ్ తుమ్మల సురేష్, కె. మోహన్, వికాస్, శ్రీశైలం, రాజు, గోపాల్, రాకేష్, నర్సిములు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సాధనకై 18న మహా ధర్నా



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ): జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనకై ఈనెల 18న నగరంలోని ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ తెలిపింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మహా ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య, ఉపాధ్యక్షులు రఘు లు ఆవిష్కరించారు. గత 35 ఏళ్లుగా ఇళ్ల స్థలాల కొరకు పాత్రికేయులు పోరాటం చేస్తున్న ప్రభుత్వం కాలయాపన చేస్తుంది తప్ప నేటి వరకు ఇళ్ల స్థలాలు కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నగరం తో పాటు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 60 వేల పైచిలుకు జర్నలిస్టులు ఉన్నారని చెప్పారు. మహానగరంలోని 4000 మంది జర్నలిస్టులు విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. సొసైటీ లలో ఉన్న వారితోపాటు ఏ సొసైటీలో సభ్యత్వం లేని వారికి సైతం ఇళ్ల స్థలాలు కేటాయించాలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాలతోపాటు పాత్రికేయుల సమస్యలన్నిటిని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు ఈ మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాత్రికేయులు ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయానందరావు, మాణిక్ ప్రభు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డివిఎన్ పద్మరాజు, హెచ్ యు జె కార్యదర్శి జగదీశ్వర్, మేడ్చల్ జిల్లా కార్యదర్శి కల్యాణ్ చక్రవర్తి, హెచ్ యు జె ఉపాధ్యక్షులు రేనయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహంకాళి రామాలయంలో దేవస్థాన కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి

మేడిపల్లి, మే14 (ప్రజాపాలన ప్రతినిధి) :హబ్సిగూడ కాకతీయ నగర్ స్ట్రీట్ నెంబర్-1 లోని శ్రీ మహంకాళి రామాలయంలో దేవస్థాన



కార్యాలయం, పాకశాల ప్రారంభోత్సవానికి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై దేవస్థాన చైర్మన్ గాయం శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ఈవో భాగ్యలక్ష్మి పాలకమండలి సభ్యులు సిహెచ్ లక్ష్మీనారాయణ ప్రతాపరెడ్డి మనోహర్ పూర్ణచందర్ రమాదేవి సభ్యుల సమక్షంలో ప్రారంభించారు. ఆదివారం హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయంలో అర్చకులు గట్టు శ్రీనివాసాచారి ఆధ్వర్యంలో ఉదయం 6 గంటలకు ఆంజనేయ స్వామి వారికి అభిషేకం, సహస్రనామార్చన, హోమం, అందరికీ ఆశీర్వచనం మహా అన్నదానం సాయంత్రం పారాయణా హనుమాన్ ఊరేగింపు పురవీధులలో వైభవంగా జరిగినది. ఆయా కార్యక్రమాలు ఆలయ చైర్మన్ గాయం శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అన్ని కార్యక్రమంలో బస్తీ యూత్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దేవాలయం అర్చకులు అయినవోలు మల్లికార్జున్ శాస్త్రి, క్లర్కు శ్రీనివాసాచారి, సిబ్బంది ఓదెలు సమ్మక్క అందరూ ముందుండి ఆదివారం నిర్వహించిన కార్యక్రమాల్ని జయప్రదం చేశారు. హనుమాన్ జయంతి సందర్భంగా మన్ని సూక్తం హోమం నిర్వహించిన రాఘవాచార్యులు ఆలయ అర్చకులు గట్టు శ్రీనివాసాచార్యులు అందరికీ ఆశీర్వాదం అందించారు. దేవాలయ ప్రాంగణంలో పాక శాల, దేవస్థాన కార్యాలయం నిర్మాణాలకు సహకరించిన దాతలకు ఆలయ చైర్మన్ గాయం శ్రీధర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## డివిజన్లోని సమస్యల పరిష్కారానికి కృషి: కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి



మేడిపల్లి, మే14 (ప్రజాపాలన ప్రతినిధి): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పేర్కొన్నారు. డివిజన్లోని విహారికా కాలనీ సి సెక్టార్ లో జనరల్ బాడీ అసోసియేషన్ సమావేశాన్ని కాలని అధ్యక్షులు అశోక్ రెడ్డి, కార్యదర్శి రాజు కుమార్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొని కాలనీలో జరిగిన అభివృద్ధి మరియు జరగబోయే అభివృద్ధి పనుల గురించి చర్చించారు. అదేవిధంగా కాలనీ పెద్దలు రామకోటి నాగార్జున, యాదగిరి పదవి విరమణ పొందిన సందర్భంగా కార్పొరేటర్, అధ్యక్షులు, కార్యదర్శులు మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులు కాలనీ వాసుల సమక్షంలో వాళ్లని మర్యాదపూర్వకంగా సన్మానించారు.

## భూమిపూజ చేసిన సర్పంచ్ కోటారెడ్డి దంపతులు..



తల్లాడ, మే 14 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండలం రామానుజవరం గ్రామంలో నల్లచెరువు నందు గ్రామ సర్పంచ్ శీలం కోటారెడ్డి శివపార్వతి దంపతులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో అభయ ఆంజనేయ స్వామి విగ్రహ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం వేద పండితులు చే ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా రామనుజవరం సర్పంచ్ శీలం కోటారెడ్డి శివ పార్వతి దంపతులచే భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జంగం దావీదు, మాజీ ఎంపీటీసీ పిలి కృష్ణయ్య, వాటి సభ్యులు బొగ్గుల రామకృష్ణారెడ్డి, కోడూరు సత్యనారాయణ, గ్రామస్తులు మహిళలు భక్తులకు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## తల్లిని సన్మానించిన కూతుళ్ళు



జన్నారం, మే,14, ప్రజాపాలన: మండలంలోని పోనకల్ మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం పరిధి సుందరయ్య నగర్ లో మగ్గిడి జయ వారి తల్లిని శాలువాతో సన్మానించారు. ఆదివారం మండలంలోని పోనకల్ గ్రామం సుందరయ్య నగర్ లో సొంత ఇంటిలో మాతృ దినోత్సవం పురస్కరించుకొని తల్లికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సృష్టికి మూలం అమ్మ లేకపోతే జననం లేదు అమ్మ లేకపోతే గమనం లేదని ఆవేదన భక్తపరిచారు. తల్లి సంతాన కోసం 9 నెలలు కడుపులో పెట్టుకొని దాచి, ప్రాణం పోతున్న బిడ్డకు జన్మనిస్తుందన్నారు. తల్లి కన్న రుణాన్ని ఏడు జన్మలు సేవ చేసిన తీరదన్నారు. తల్లిదండ్రులను వృద్ధాప్యంలో తమ బిడ్డల వల్లే చూసుకోవాలన్నారు. మనం కన్న బిడ్డకు ఏ చిన్న దెబ్బ తాకిన భయభ్రాంతులకు గురవుతున్నామోయో, ఆనాడు కన్నతల్లి వారి బిడ్డల కోసం కూడా అదే విధంగా బాధపడేదని మనం తెలుసుకోవాలన్నారు. ఇప్పటికైనా తల్లి ప్రేమను రోజు పంచుకొంటూ తల్లికి మనశ్శాంతి కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడి కొప్పుల మురళీధర్



మంచిర్యాల టౌన్, మే 14, ప్రజాపాలన: బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మంచిర్యాల బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది గడి కొప్పుల మురళీధర్ ఆదివారం రోజున మాజీ ఎమ్మెల్సీ ఎఐసిసి సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు డిసిసి అధ్యక్షురాలు సురేఖ ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా మురళీధర్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం రోజు నుండి నేటి వరకు పార్టీలో కొనసాగినప్పటికీ ప్రభుత్వం ద్వారా ప్రజలకు గాని కార్యకర్తలకు గానీ న్యాయం జరిగే అవకాశం ఈ ప్రభుత్వం ద్వారా కాదని పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరానని ఆయన అన్నారు. మంచిర్యాల నియోజకవర్గం లో ప్రేమ్ సాగర్ రావు ప్రజలకు అందిస్తున్న సేవా కార్యక్రమాలు కానీ అదేవిధంగా రాష్ట్రంలో రాబోయే రోజులలో అధికారం కాంగ్రెస్ పార్టీ దేనని నమ్మకంతో పార్టీలో చేరడం జరిగిందని నా వంతు కృషిగా ప్రేమ్ సాగర్ రావు గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ మురళీధర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం పార్టీకి బలాన్ని చేకూర్చిందని తన సేవలు పార్టీకి ఎంతో అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గడ్డం త్రిమూర్తి ఎంపీటీసీ సభ్యులు తోట మోహన్ ముత్యాల శ్రీనివాస్ బొడ్డు కమలాకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల తిరుపతి, చుంచు నగేష్, చిలుకన్న ,సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచు వివాహానికి బండలేమూర్ గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్ ఆర్థిక సహాయం



ఇబ్రహింపట్నం మే తేది 14 ప్రజాపాలన ప్రతినిధి: మంచాల మండల్ బండలేమూర్ గ్రామానికి అనుసంధానమైన అజ్జిన తండా కి చెందిన జర్పులా బుగ్గ పద్మ దంపతుల ద్వితీయ కుమార్తె రాధిక వివాహానికి గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్ గారు 10,000/- రూపాయలు సహాయం చేయడం జరిగింది.బండలేమూర్ గ్రామంలో జరిగే ప్రతి ఆడపడుచు వివాహానికి గత సంవత్సరాల నుండి గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్ గారు తన సొంత ఖర్చుతో వారికి సహాయం చేస్తూ వస్తున్నారు. బండలేమూర్ గ్రామంలో ఇప్పటివరకు ఎవ్వరూ చేయని విధంగా గ్రామ ప్రజలే తన సొంత కుటుంబంగా భావించి ప్రతి నిరుపేద కుటుంబాలకు నిరంతరం తన సొంత ఖర్చుతో వారికి అండగా నిలవడం జరుగుతుంది. మంచాల్ మండలంలో నే కాకుండా రంగారెడ్డి జిల్లాలో ఎవరు చేయని సేవలను ఈరోజు బండలేమూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్ గారు చేయడం మా గ్రామ అదృష్టంగా భావిస్తున్నాము అలాగే భగవంతుడు వారి కుటుంబానికి ఎల్లవేళలా ఇలాంటి సేవలు చేయడానికి తోడుగా ఉండాలని కోరుకుంటున్నాము అని ఆ దంపతులు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్, వార్డు నెంబర్ జనార్ధన్, కాంగ్రెస్ సీనియర్ అజ్జిన తండ నాయకుడు జర్పుల బొజ్యా, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జర్పుల పెంటు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జర్పుల సుఖ్య, బండలేమూర్ కాంగ్రెస్ యువ నాయకుడు సిలివేరి యాదగిరి, పాతులోత్ పరంగా, బుజ్జి, బుగ్గ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ అర్చకులపై చర్యలు తీసుకోండి.. ప్రభుత్వానికి కాలనీవాసుల విజ్ఞప్తి



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ): జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావు నగర్ డివిజన్ లో ని శ్రీ రామాంజనేయ స్వామి దేవాలయ అర్చకులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైద్యురాలు జయంతి మాట్లాడారు. దేవాలయానికి వస్తున్న వారి పట్ల కుల వివక్ష ప్రదర్శించారని ఆరోపలపై ఇప్పటికే కోర్టు కేసులు ఎదుర్కొంటున్న అర్చకులను దేవాలయంలో ఎలా కొనసాగిస్తారని ప్రశ్నించారు. కుల వివక్ష ప్రదర్శించడంతోపాటు మహిళల పట్ల అసభ్యంగా వ్యవహరిస్తున్న ప్రధాన అర్చకుడి తో పాటు అందరిని బదిలీ చేసి దేవుని పట్ల విశ్వాసము వివక్ష ప్రదర్శించని అర్చకులను నియమించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో భాగ్య, సాగర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా ఇరుముడి కార్యక్రమం



మధిర మే 14 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామంలో ఈరోజు పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద హనుమత్ జయంతి సందర్భంగా సుమారు 200 మంది ఆంజనేయ మాలాధా రుల ఇరుముడి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలోఅన్నదానము ఘనంగా జరిగింది.ఆరో వార్డు కౌన్సిలర్ తొగరు వరలక్ష్మి భర్త తోగరు ఓంకార్ ఇరుముడి మరియు ఇతర భక్తుల కార్యక్రమం మరియు అన్నదాన కార్యక్రమాలకు మధిర మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీమతి విద్యాలతా వెంకట్ రెడ్డి హాజరై పంచముఖ ఆంజనేయ స్వామిదేవాలయం వ్యవస్థాపకులు మల్లవరపు వాసు ని ,,అన్నదాన కార్యక్రమ నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో భక్తులు హనుమాన్ దీక్ష భక్తులు పాల్గొన్నారు.

## చిలుకానగర్ మాల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా అల్లిబిల్లి మహేందర్ ఎన్నిక



మేడిపల్లి, మే14 (ప్రజాపాలన ప్రతినిధి) :చిలుకానగర్ మాల సంక్షేమ సంఘంలో ఆదివారం జరిగిన ఎన్నికల్లో మాల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా అల్లిబిల్లి మహేందర్ గెలుపొందారు. ప్రధాన కార్యదర్శిగా బెజ్జం రవి కుమార్, కోశాధికారిగా కొండ్రా కనక రాజులు గెలుపొందారు. ఈ సందర్భంగా చిలుకానగర్ మాల సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన అల్లిబిల్లి మహేందర్ మాట్లాడుతూ మాలల సంక్షేమ కోసం నిరంతరం పాటుపడతానని వారికి ఏ ఆపద వచ్చినా వెన్నంటూ ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం ప్రతినిధులు కొండ్ర రాములు, కొంగరి రామచందర్, పొడిశెట్టి కృష్ణ, పడిగం రామ నరసయ్య, వజ్జల ఆంజనేయులు, నక్క సురేందర్, దేవుళ్లకు పురుషోత్తం వచ్చేలా మల్లేష్ మాస శేఖర్ భర్తకి అంజయ్య, అనిత, జోరుగా సుదర్శన్ అల్లిబిల్లి పూలమ్మ , కొండ్ర యాదమ్మ , మంచినీళ్ల శీను బాబురావుల శీను బద్దం యాదమ్మ రామకృష్ణ , రాజయ్య అంజయ్య, గునిగంట శివ, జల మురళి బి బాబురావు దామోదర్ , ఆశయ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్



బీరుపూర్, మే 14 (ప్రజపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ తుంగూర్ గ్రామంలో శ్రీ శివ పంచాయతన నవగ్రహ ద్వజస్తంభ సహిత శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహాల దాత ఓగుల అజయ్ అనిల ఎమ్మెల్యే వెంట ముక్క శంకర్ కొలుముల రమణ అడెపు రవి చుక్క రమేష్ పర్వతం రమేష్ గ్రామ మండల ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు హాజరయ్యారు.

# నారపల్లి భూబాధితులకు న్యాయం చేయాలి: సారా సుభాషిణి




మేడిపల్లి, మే14 (ప్రజాపాలన ప్రతినిధి) :మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ మండల పరిధిలోని నారపల్లి సర్వే నెంబర్ 48లో గల దళితుల భూమిని దగాచేసి దోచుకున్న రాయలసీమ పులివెందుల కడప రెడ్డిల మాఫియా చెర నుండి విడిపించి న్యాయం చేయగలరని న్యూ రూషలేము షెల్టర్స్ లే అవుట్ యాజమాన్యం, సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఉప్పల్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భూ బాధితురాలు సారా సుభాషిణి మాట్లాడుతూ నా భర్త కలువూ ప్రభుదాసు మరికొందరు కలసి 2001లో అప్పులు చేసి కొన్న భూమిలో ఏర్పాటుచేసుకున్న "న్యూ జెరూషలేము షెల్టర్స్" పేరుగల పంచాయతీ అప్రూవ్డ్ ప్రవేటు లేఅవుట్ ను 2012-2013 డెవలప్మెంట్ చేసి అధిక లాభాలు ఇస్తామని నమ్మించి, ద్రోహం చేసి గజం భూమి రూ 8 వేలు ఖరీదు ఉండగా మాకు అతి తక్కువ ధర కేవలం రూ. 1400 మాత్రమే చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకొని 10 ఏళ్ళుగా డెవలప్మెంట్ అపార్ట్మెంట్ లు కట్టకుండా నిర్లక్ష్యం చేస్తూ అప్పులబాధతో నా భర్త చనిపోవడానికి కారణం అయిన వారిపై మర్డర్ కేసు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. వివిధ కారణాలు సాకుగా చూపి 24,000 గజాల భూమిని జనార్దన్ రెడ్డి, బాల చంద్ర శేఖర్ రెడ్డి, వారి అసిస్టెంట్ బాలరాజు వారి బందువులు మరియు డాక్టర్ భద్రారెడ్డి అతని బంధువులకు రిజిస్ట్రేషన్ చేపించి యుండగా డాక్టర్. భద్రారెడ్డి మోసం చేసాడని మరియు భద్రారెడ్డి ఓ పోలీస్ అధికారి కలసి బిల్డర్ శ్రీనివాస్ రెడ్డి తాజాగా శ్రీనాద్ యాదవ్, భూనగరి తదితరులు కబంధ హస్తాలలో చిక్కుకొని, అతితక్కువకు భూమిని కోల్పోయిన బాధితులకు నేడు గజం 40 వేలు విలువ ఉన్న భూమి తిరిగి అప్పగించాలని రాజ్యాంగ చట్టాల ప్రకారము తగు సెక్షన్ లపై కేసునమోదు చేసి దోషులపై చర్యలు తీసుకోని మాకు న్యాయం చేయగలరని ఆమె కోరారు. సుమారు 10 ఏళ్ల తర్వాత ఇప్పుడు అదే మా భూమిని మాకు తెలియకుండా ప్రస్తుతం భూమి ధరగజం 15 వేలు రేటుతో ఇతరులకు అమ్ముకొని మాకు మరింత ద్రోహం చేయాలనీ చూస్తున్న కుట్రదారులను అడ్డుకోవాలని తెలిపారు. అదేవిధంగా మొదటి నుంచి మా భూమి విషయములో తప్పుడు ఆధారాలు, నకిలీ ఫ్యామిలీ ట్రీతో మా లే అవుట్ కు అభ్యంతరాలు కలిగిస్తున్న సిండికేట్ ముస్లింలు, వారితో కుమ్మకైన రాంరెడ్డి తదితర మధ్యవర్తుల దురుద్దేశం కుట్రల వలన మేము పూర్తిగా ఆర్థికంగా, మానసికముగా హింసించ బడుతున్నామన్నారు. మాకు ప్రభుత్వం రాజకీయ నాయకులు, రెవెన్యూ, పోలీసు, రిజిస్ట్రేషన్ శాఖ, స్థానిక ప్రజా ప్రతినిధులు, పెద్దలు. మీడియా, ప్రజాసంఘాలు మాకు న్యాయం జరిగేందుకు సహకరించాలని ఆమె వేడుకున్నారు. మా ఆస్తి గజం 8000 వేల రూపాయలు ఉండగా కేవలం 20% 1400 రూపాయలు మాత్రమే చెల్లించి, డెవలప్మెంట్ చేసి అపార్ట్మెంట్స్ కట్టిస్తాం అని చెప్పి ఏమీ చేయకుండా 10 సంవత్సరాలుగా మమ్ములను అన్యాయం చేసి దోచుకున్న వారి దగ్గరనుండి మాకు న్యాయంగా రావాలిసిన 50% ల్యాండ్ మాకు ఇప్పించమని ప్రాధేయపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జోసెఫ్ ఆల్ఫ్రెడ్, డెబోరా పాల్గొన్నారు.

## పుట్టినరోజు" కడుపేదలకు సహాయం: మధిర కె ఎస్ జి ఫౌండేషన్



మధిర మే 14 ప్రజాపాలన ప్రతినిధి: టీవీఎం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో కోనా సత్య నారాయణ గుప్తా ఫౌండేషన్ నిర్వహకులు, సామాజిక సేవకులు, అల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఖమ్మం జిల్లా బాధ్యులు కోనా నర్సింహారావు ప్రముఖ వ్యాపారులు కోనా సుబ్బారావు ఆధ్వర్యంలో ఆదివారం వారి అల్లుడు సుగ్గాల శభరీ రాధిక దంపతులు కుమార్తె దీక్షిత పుట్టినరోజు సందర్భంగా మధిర టౌన్ లో వున్న దీర్ఘ కాలిక అనారోగ్యంతో బాధపడుతున్న 6గురు నిరు పేదలకు ఒక నెలకు సరి పడ పచారీ సరుకులు కొన్ని కూరగాయలు టీవీఎం వాకర్స్ పెద్ద లు వేముల విశ్వనాదం పుల్లఖండం చంద్ర శేకర్ లింగంపల్లి వెంకాయమ్మ కోనా బ్రదర్స్ ప్రముఖ సామాజిక సేవకులు మధిర ఆశ మిత్ర లంకా కొండయ్య మరియు మిగతా టీవీఎం వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం కేక్ కటింగ్ జరిగింది స్వీట్లు అల్పాహారం ఏర్పాటు చేసినారు.

## ఉద్యమకారుడికి బీఎల్ఆర్ ఆర్థిక సహాయం



మేడిపల్లి, మే14 (ప్రజాపాలన ప్రతినిధి): ఉప్పల్ నియోజకవర్గం ఏఎస్ రావు నగర్ డివిజన్ కు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి రమేశ్ చారి కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న బీఎల్అర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి రమేష్ చారి ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు గోలి శ్రీను, బేతాళ బాల రాజు, పాషా, శ్రీశైలం, మహేష్, నవీన్, జంపాల్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, నవీన్, ముత్యం రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు లేబర్ కార్డుకు అర్హులే..



చేవెళ్ల మే 14, (ప్రజాపాలన): చేవెళ్ల మండల కేంద్రంలోని లేబర్ అడ్డా వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ రంగ కార్మికులకు లేబర్ కార్డులు అందజేస్తున్న సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి ఏ ఐ టి యు సి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ ముఖ్యఅతితులుగా హాజరై, భవన నిర్మాణరంగ కార్మికులకు లేబర్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ లేబర్ కార్డుకు అర్హులే అని ఈ లేబర్ కార్డు వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని ప్రతి కార్మికుడికి ఈ లేబర్ కార్డు 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయస్సు వరకు ఉన్న వారు అందరూ అర్హులే లేబర్ కార్డు కలిగిన కార్మికులు సహజ మరణం చెందితే 130000 రూపాయల ఇన్సూరెన్స్ వస్తుంది అని అలాగే ప్రమాదవశాత్తు పనిచేస్తున్న క్రమంలో మరణిస్తే 2 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ వస్తుంది అని ఇంట్లో ఇద్దరు ఆడపిల్లలు ఉంటే ఒక్కొక్కరికి వారి వివాహం ఖర్చులకు 30 వేల రూపాయలు ప్రభుత్వం ఇస్తుంది అని ఆడపిల్లల ప్రసవాలకు కూడా 30 వేల రూపాయలు వస్తాయని ఈ సందర్భంగా ఆయన కార్మికులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జాన్ సాహస రంగారెడ్డి ఫీల్డ్ ఆఫీసర్ సందీప్ కుమార్ మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి సహాయ కార్యదర్శి ఎం డి మక్బుల్ ఏఐకేఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ గౌడ్ ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు శివ భవన నిర్మాణ రంగ మండల అధ్యక్ష కార్యదర్శులు శ్రీను రామచందర్ మరియు కార్మికులు పాల్గొన్నారు.

## బిజెపి మోసపూరిత బెదిరింపులతో ఓడిపోయింది



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి :దేశంలో బిఆర్ఎస్ సర్వేస్ పార్టీ మిత్రపక్షమైన జెడిఎస్ ఓడిపోయిందని తాండూర్ లో వారి కుండాయిజం విపరీతంగా పెరిగిపోతావుందని బిజెపి పార్టీ మోసపూరిత వాగ్దానాలు బెది బెదిరింపులు చేస్తుండడంతో ఘోరంగా ఓడిపోయిందని తాండూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఏం మాణిక్ రావు అన్నారు .వారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూట్యూబ్ ఛానల్ ధైర్యంగా వార్తలు రాస్తున్నాయని వారిని బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అదే విధంగా రెండు రూపాయలు గెలిచినంత మాత్రాన వాళ్లు గా వ్యతిరేక విధంగా పాల్పడుతూ కర్ణాటకలో జవాబు చెప్పారని అక్కడి ప్రజలు గట్టి జవాబు చెప్పడం సంతోషకర విషయం అని అన్నారు . రానున్న ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జెడ్పిటిసి ధారసింగ్ మాట్లాడుతూ కర్ణ కట్టకలో ప్రజలు భయపడకుండా ధైర్యంగా ఓటేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించడం సంతోషకర విషయం అని రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ పతనం అవడం ఖాయమని ఆయన అన్నారు కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీకి చెంపపెట్టు వలే కర్ణాటక ప్రజలు సరైన ఓటు వేసి విఆర్ఎస్ కు జవాబు చెప్పారని, అదేవిధంగా బిజెపికి కూడా గట్టి జవాబు చెప్పారని రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బసవరాజ్ విజయ్ కుమార్ శంకరప్ప సుకూర్ తదితరులు పాల్గొన్నారు .వేగింపుగా రైల్వే స్టేషన్ దగ్గరికి వెళ్లి టపాకులు కాల్చారు.

## ఎస్ఏపి కళాశాలను ప్రభుత్వ పరం చెయ్యాలి

**కళాశాల పూర్వ విద్యార్థి భానూరి ఉపేందర్ రెడ్డి**



వికారాబాద్ బ్యూరో 14 మే ప్రజాపాలన : శ్రీ అనంతపద్మనాభ కళాశాలను ప్రభుత్వ పరం చేయాలని కళాశాల పూర్వ విద్యార్థి భానూరి ఉపేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. 1968లో శ్రీ అనంత పద్మనాభ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలను స్థాపించారని పేర్కొన్నారు. ఎంతోమంది దాతల సహాయంతో సరస్వతీ నిలయంగా కొలువయ్యిందని స్పష్టం చేశారు. ఈ కళాశాలలో లక్షలాదిమంది విద్యార్థులు చదువుకొని ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని వివరించారు. సుమారు 46 ఎకరాలలో యూనివర్సిటీని తలదన్నేలా భవనాలతో అహ్లాదకరమైన వాతావరణంలో ఎస్ఏపి కళాశాల నిర్మితమయ్యిందని వెల్లడించారు. ఎస్ఏపి కళాశాల యాజమాన్యం మర్రి రవీందర్ రెడ్డి మర్రి శశిధర్ రెడ్డి కుటుంబానికి సొంతం కాబోతుందని విద్యార్థులు, ప్రజలు, అధ్యాపకులు పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వికారాబాద్ ప్రాంతం మేధావులు ప్రజా ప్రతినిధులు సబ్బండ వర్గాలు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తు చేశారు. వెంటనే కళాశాలను ప్రభుత్వ పరం చేసేందుకు పూర్వవిద్యార్థులు విజ్ఞాన వంతులు రాజకీయ నాయకులు ఒక ఉద్యమంలా ఉద్యమించాలని కోరారు. ప్రభుత్వ ఆధీనంలో నడిస్తే వికారాబాద్ ప్రాంతానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సూచించారు. ఇప్పటికైనా వికారాబాద్ ప్రాంత ప్రజలు స్పందించి మరో ఉద్యమానికి సిద్ధమై శ్రీ అనంత పద్మనాభ కళాశాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని తెలిపారు.

## విధుల్లోకి చేరిన పంచాయతీ కార్యదర్శులు



జన్నారం మే 14, ప్రజాపాలన: ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశాలు పాటిస్తూ మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఆదివారం విధులలో చేరారని మండల ఎంపీడీవో అరుణ రాణి అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జెపిఎస్ లు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరవదిక సమ్మె చేస్తున్న వారు శనివారం రాత్రి సమ్మె విరమించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో జాయినింగ్ రిపోర్ట్ అంఅందించారు. జె పి ఎస్ ల సమస్యలు పరిష్కరించాలని, తమ ఉద్యోగాలను ప్రభుత్వం త్వరగా క్రమబద్ధంకరించ్చాలని కోరారు. తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె నేపథ్యంలో ప్రత్యమ్య ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ సచివాలయం నుండి శుక్రవారం సాయంత్రం వీడియో కార్ఫన్స్ నిర్వహించారు. జెపిఎస్ సమ్మె నేపథ్యంలో ప్రత్యమ్నే ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశ చేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శనివారం మధ్యాహ్నం 12 గంటలు గా లోగా విధులకు హాజరైన సెకరెటరీల జాబితా పంపాలని జిల్లా కలెక్టర్లకు డిపిఓ లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ప్రసాద్, మధు, సెక్రటరీ అజాస్, ట్రెసరీ. శ్రీకాంత్, సాగర్, వరలక్ష్మి,, ఆర్గనైజషన్ సెక్రటరీస్ మహేష్, విశ్వ, భీమ్, మండల కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆంజనేయుడికి పట్టు వస్త్రాలు సమర్పించిన వినోద్ నాయక్



జన్నారం, మే 14, ప్రజాపాలన: హనుమాన్ జయంతి సందర్భంగా వేద పండితులు గణేష్ పూజలు జరిపి, ఆంజనేయ స్వామికు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రీఛార్జ్ డిపార్ట్మెంట్ కోఆర్డినేటర్ వినోద్ నాయక్ పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆదివారం మండలంలోని మేదరి వాడ పంచముఖి హనుమాన్ స్వామి ఆలయంలో పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేసిన సందర్భంగా పంచముఖి ఆలయంలో ఆంజనేయ స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించి పూజలు జరిపించామన్నారు. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసిన విధంగా తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని పూజలు చేశామన్నారు. రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారులకు తేవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. అదేవిధంగా హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న ఆంజనేయస్వామి ఆలయాల్లో భక్తులు విశేష పూజలు చేశారు. హనుమాన్ భక్తులు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో ఆంజనేయ స్వామి ఆలయంలో అధిక సంఖ్యలో భక్తులు చేరి పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోర్లకుంట ప్రభుదాస్ నాయకులు ఇమ్రాన్ ఖాన్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్మా ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు



మంచిర్యాల టౌన్, మే 14, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లాలోని బడ్జెట్ ప్రైవేట్ స్కూల్స్ రాష్ట్రం లోని కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా నడవాలనే ఉద్దేశంతో ట్రస్మా మంచిర్యాల జిల్లా సంఘం ఆధ్వర్యంలో జిల్లాలోని స్కూల్ ప్రిన్సిపల్స్ కు అకాడమిక్ ఇంఛార్జి లకు స్కూల్ లీడర్షిప్ ట్రైనింగ్ లెవెల్ -01 శిక్షణ తరగతులను ఆదివారం జన్నారం లోని స్లేట్ ఎక్సలెన్స్ స్కూల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫండమెంటల్స్ ఆఫ్ లీడర్షిప్, ఎథిక్స్, పర్పస్, డిటర్మైనింగ్ గోల్స్, టైం మేనేజ్మెంట్ అనే అంశాలపై ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు శ్రీకాంత్ రెడ్డి చే శిక్షణా తరగతులు నిర్వహించారు. ట్రస్మా జిల్లా అధ్యక్షుడు రాపోలు విష్ణు వర్ధన్ రావు మాట్లాడుతూ జిల్లాలోని బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలలను బలోపేతం చేయడానికి ముందు ముందు ఉపాధ్యాయులకు కూడా భోధన అంశాల పై శిక్షణా తరగతులు నిర్వహించి ఉపాధ్యాయుల నైపుణ్యాలను పెంపొందించి తద్వారా విద్యార్థులలో సృజానాత్మకతను పెంపొందింప చేస్తామని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలు అభివృద్ధి చెందాలనే సదుద్దేశ్యంతో శిక్షణా తరగతులు నిర్వహించిన ఏనుగు శ్రీకాంత్ రెడ్డి ని పలువురు ట్రస్మా నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర్ల సిద్దయ్య, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ గోపతి సతయ్య, జన్నారం మండల అధ్యక్షులు ఎస్.మధుసూధన్, మంచిర్యాల పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్. విక్రమ్ రావు, నస్పూర్ మండల ప్రధాన కార్యదర్శి పొన్నపు తిరుపతి రెడ్డి జిల్లా లోని వివిధ పాఠశాలల కరస్పాండెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపుల్లో 12 రకాల సరుకులను ఉచితంగా ఇవ్వాలని 'ఎమ్మెల్యే మచ్చా' కి వినతి

**పి ఓ డబ్ల్యూ - పి వై ఎల్ పాల్వంచ డివిజన్ కమిటీ**



అశ్వారావుపేట (ప్రజాపాలన ప్రతి నిధి) అశ్వారావుపేట పి ఓ డబ్ల్యు -పి వై ఎల్ పాల్వంచ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రేషన్ షాపులో 12 రకాల సరుకులను రేషన్ షాపుల్లో ఉచితంగా ప్రజలకు ఇవ్వలని,కేంద్ర ప్రభుత్వం 5 కేజీలు బియ్యం రాష్ట్ర ప్రభుత్వం 5 కేజీలు బియ్యం కలిపి మొత్తం 10 కేజీలు సన్న బియ్యం రేషన్ షాపుల్లో ఉచితంగా ప్రజలకు ఇవ్వాలనీ, వంట గ్యాస్ సిలిండర్ల ధర నగం సబ్సిడితో ఇవ్వాలనీ,అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు మంజూరి చెయ్యాలని ప్రగతి శీల మహిళా సంఘం,ప్రగతి శీల యువజన సంఘం పాల్వంచ డివిజన్ కమిటీల సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం భద్రాద్రి కొత్తగూడం జిల్లా అధ్యక్షులు వాసం బుచ్చిరజు పాల్వంచ డివిజన్ అధ్యక్ష,కార్యదర్శి కాక వెంకటేష్,కోర్సా రామకృష్ణ ప్రగతిశీల మహిళ సంఘం అధ్యక్ష,కార్యదర్శి నుప సరోజిని,తోడెం దుర్గ, కల్లురి పద్మ కే లక్ష్మి , కే రాములు పి లక్ష్మణ్ రావు మాడకం రవి కే పరమేష్, వాడే నాగమ్మ, కే బాబురావు, ఎస్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోబోటిక్ సర్జరీలు లాభమా..? నష్టమా..? వైద్యులు ఏమంటున్నారంటే..!


ఓపెన్ సర్జరీలను ల్యాప్రోస్కోపిక్ సర్జరీలు అధిగమించాయి. ఇవి కీ హెూల్ సర్జరీలు కాబట్టి కోత, కోలుకునే సమయాలు తగ్గాయి. అయితే ల్యాప్రోస్కోపిక్ సర్జరీల్లో కూడా ఇటు వైద్యులకు, అటు రోగులకు కొన్ని ఇబ్బందులు ఉంటూనే ఉంటాయి. ఈ ఇబ్బందులను అధిగమిస్తూ రోబోటిక్ సర్జరీలు అందుబాటులోకొచ్చాయి. ల్యాప్రోస్కోపిక్ సర్జరీతో పోలిస్తే, రోబోటిక్ సర్జరీల్లో, పరికరాల మీద, చేసే సర్జరీ మీద వైద్యులకు పట్టు ఎక్కువగా ఉంటుంది.

**ల్యాప్రోస్కోపీ కంటే రోబోటిక్ మేలు**

సాధారణంగా సర్జరీల్లో పెద్ద కోతతో కూడిన ఓపెన్ సర్జరీ, లేదంటే ల్యాప్రోస్కోపిక్ సర్జరీలు ఉంటాయి. ఓపెన్ సర్జరీలో కోలుకునే సమయం ఎక్కువ. సర్జరీ తర్వాత హెర్నియా వచ్చే అవకాశాలు కూడా ఎక్కువే! అలాగే సర్జరీ తర్వాత కొన్ని నెలల పాటు పొట్ట మీద బరువు పడకుండా చూసుకోవాలి. ఈ ఇబ్బందులన్నీ తగ్గించుకోవడం కోసం ల్యాప్రోస్కోపిక్ సర్జరీ అందుబాటులోకి వచ్చింది. అయితే వీటిలో బేసిక్ (అపెండిక్స్, గాల్‌బ్లాడర్, చిన్నపాటి హెర్నియా) అడ్వాన్స్‌డ్ (లివర్, పాంక్రియాస్, స్టమక్ కేన్సర్లు, కాంప్లెక్స్ హెర్నియా, రికరెంట్ హెర్నియా) అనే రెండు రకాల సర్జరీలుంటాయి. అయితే అడ్వాన్స్‌డ్ ల్యాప్రోస్కోపిక్ సర్జరీల్లో, సర్జరీ సమయంలో పేగులు అతుక్కుపోవడం, సరిపడా చోటు లేకపోవడం లాంటి సమస్యల మూలంగా, పది నుంచి 20 శాతం మందికి ఓపెన్ సర్జరీ చేయవలసి వస్తూ ఉంటుంది. సర్జరీ చేసే వైద్యులకు సహకరించడం కోసం ఇద్దరు ముగ్గురు సుశిక్షితులైన వైద్యులు కూడా అవసరం అవుతారు. వీళ్లలో ఎవరు ఏ చిన్న పొరపాటు చేసినా రోగిని నష్టం జరుగుతుంది. ల్యాప్రోస్కోపీలో హై డెఫినిషన్ కెమెరా మాత్రమే ఉంటుంది. కానీ రోబోటిక్ సర్జరీ ఇందుకు పూర్తి భిన్నం.

నాలుగు రంధ్రాలతో: అదెంత క్లిష్టమైన సర్జరీ అయినా రోబోటిక్ సర్జరీలో కేవలం నాలుగు రంధ్రాలే వేయడం జరుగుతుంది.

అన్నీ వైద్యుడి నియంత్రణలో: పరికరాలతో పాటు, కెమెరా సర్జరీ చేసే వైద్యుడి నియంత్రణలోనే ఉంటుంది. కాబట్టి ఏ ప్రదేశాన్ని వైద్యుడు స్పష్టంగా చూడాలనుకుంటే దాన్నే చూడగలుగుతారు.



**అంతర్గత స్రావాలు:** ల్యాప్రోస్కోపీలో అంతర్గత అవయవాలను పక్కకు జరిపే సమయంలో లేదా ఒకే భంగిమలో పట్టుకునే సమయంలో ఆ పనికి ఉద్దేశించిన వ్యక్తుల వల్ల పొరపాట్లు జరిగి అంతర్గత రక్తస్రావం అయ్యే అవకాశాలుంటాయి. రోబోటిక్ సర్జరీలో ఇలాంటి పనుల కోసం రోబోటిక్ ఆర్మ్‌ను ఉంచి, లాక్ చేయడం జరుగుతుంది. కాబట్టి అది ఒకే భంగిమలో గంటల తరబడి ఉండిపోతుంది. కాబట్టి పొరపాట్లకు ఆస్కారం ఉండదు.

**త్రీడి విజన్:** రోబోటిక్ సర్జరీలో త్రీడి విజన్ ఉంటుంది. కాబట్టి అంతర్గత అవయవాలన్నిటినీ స్పష్టంగా చూసే వెసులుబాటు వైద్యులకు ఉంటుంది.

**కెమెరా:** రోబోటిక్ సర్జరీలో ఉపయోగించే కెమెరాను 16 రెట్లు అదనంగా మాగ్నిఫై చేసి చూడగలిగే వీలుంటుంది. కాబట్టి చిన్న చిన్న రక్తస్రావాలను కూడా వైద్యులు కనిపెట్టగలిగే వీలుంటుంది.

కడుపులో చికిత్సలకు...

ప్రారంభంలో రోబోటిక్ సర్జరీలను ప్రొస్టేట్, యూరాలజీ మొదలైన కేన్సర్లకే పరిమితం చేశారు. కానీ ప్రస్తుతం గ్యాస్ట్రోఎంటరాలజీకి సంబంధించిన (స్టమక్, పేగులు, కాలేయం, పాంక్రియాస్) అన్ని కేన్సర్లకు రోబోటిక్ సర్జరీలను అనుసరించడంతో పాటు అన్ని రకాల హెర్నియాలకు, బేరియాట్రిక్ మెటబాలిక్ సర్జరీలను కూడా ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారు.

**హెర్నియా:** మునుపు హెర్నియాకు ల్యాప్రోస్కోపిక్ సర్జరీలో భాగంగా రెండు రకాల టెక్నిక్స్‌తో మెష్ వేసేవాళ్లు. పైగా ఆ మెష్ ఖరీదు ఎక్కువగా ఉంటుంది. సర్జరీ తర్వాత వారం నుంచి పది రోజుల వరకూ నొప్పి ఎక్కువగా ఉంటుంది. ఎంత కీ హెూల్ సర్జరీ అయినప్పటికీ ఉపయోగించే మెష్, పిన్స్ వల్ల నొప్పి ఉంటుంది. అయితే నొప్పికి కారణమయ్యే పిన్స్‌కు బదులుగా ఓపెన్ సర్జరీలో మాదిరిగా కుట్లు వేయగలిగితే నొప్పి అదుపులోకి వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి రోబోటిక్ సర్జరీలో కుట్ల విధానాన్నే అనుసరిస్తున్నారు. పైగా మూడు రంధ్రాలతోనే సర్జరీ ముగిసిపోతుంది. కాబట్టి సర్జరీ పూర్తయిన మరుసటి రోజే ఆస్పత్రి నుంచి ఇంటికి వెళ్లిపోవచ్చు. తర్వాత వారంలోగా సాధారణ జీవితాన్ని గడపవచ్చు.

**కడుపులోని కేన్సర్లు:** పాంక్రియాస్, కాలేయం, అన్నవాహిక, చిన్న పేగు, పెద్ద పేగు, గర్భసంచి, ఈ అవయవాలకు సోకిన కేన్సర్లు క్లిష్టంగా ఉంటాయి. కాబట్టి సాధారణంగా ఓపెన్ సర్జరీలు, లేదా ల్యాప్రోస్కోపిక్ అసిస్టెడ్ సర్జరీలనే ఎంచుకుంటూ ఉంటారు. 40% సందర్భాల్లో ల్యాప్రోస్కోపిక్ కాస్తా ఓపెన్ సర్జరీగా మారిపోతూ ఉంటుంది. అయితే రోబోటిక్స్‌తో ఈ సమస్య పది శాతానికి తగ్గిపోయింది. పాంక్రియాస్‌లో రాళ్లు, గడ్డలను కూడా ఈ సర్జరీతో తొలగించవచ్చు.

**బేరియాట్రిక్ మెటబాలిక్ సర్జరీ**


ఈ సర్జరీతో బరువు తగ్గడంతో పాటు, బరువుతో ముడిపడి ఉన్న ఆరోగ్య సమస్యలన్నీ అదుపులోకి వస్తాయి. అధిక రక్తపోటు, మధుమేహం, నిద్ర లేమి, మోకాళ్లు, వెన్ను నొప్పులు, పిసిఒడి, ఇన్‌ఫెర్టిలిటీ లాంటి సమస్యలన్నీ తగ్గుతాయి. కాబట్టి ఈ సర్జరీని బేరియాట్రిక్ అనకుండా మెటబాలిక్ బేరియాట్రిక్ సర్జరీ అంటున్నారు. స్లీవ్ గ్యాస్ట్రెక్టమీ (స్టమక్ సైజు తగ్గించడం), రెండు మూడు రకాల బైపాస్ ఆపరేషన్లను బేరియాట్రిక్ సర్జరీల్లో అనుసరిస్తారు. అయితే ల్యాప్రోస్కోపీ విధానంలో చేసే బేరియాట్రిక్ సర్జరీలో భాగంగా పేగును బైపాస్ చేసే పద్ధతిలోనే సమస్యలు ఏర్పడుతూ ఉంటాయి. బైపాస్ చేసి పేగును అతికించేటప్పుడు, కొన్ని చోట్ల పేగు కణజాలం మందంగా ఉండి పిన్నులతో ఆ భాగం సరిగ్గా అతుక్కోక పోవచ్చు. దాంతో సర్జరీ తదనంతరం లీక్స్ ఏర్పడి ఇతరత్రా సమస్యలు తలెత్తవచ్చు. రోబోటిక్ సర్జరీలో త్రీడీ విజన్ ఉండడం వల్ల, కణజాలం మందాన్ని అంచనా వేస్తూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్టేప్లర్ల సహాయంతో, సరిపడా ఒత్తిడితో స్టేప్లర్లను బిగుస్తూ, పేగును స్టమక్‌కు అతికించడం జరుగుతుంది. కాబట్టి లీక్‌లకు ఆస్కారం ఉండదు. అలాగే బరువు ఎక్కువగా ఉండేవాళ్ల పొట్టలో కొవ్వు కూడా ఎక్కువగా ఉంటుంది. అలాంటప్పుడు ల్యాప్రోస్కోపీ కెమెరాతో పొట్టలోని అన్ని ప్రదేశాలకు చేరుకోగలిగే వీలుండదు. రోబోటిక్‌లో ఎంత లోతుకైనా, ఎంత మూలకైనా చేరుకోగలిగే వీలుంటుంది.

**కేన్సర్ చికిత్స:** సాధారణంగా ఓపెన్ సర్జరీ ద్వారా కేన్సర్ సోకిన భాగాన్ని తొలగిస్తే, ఆ గాయం పూర్తిగా మానేవరకూ రేడియేషన్, కీమో చికిత్సలు తీసుకునే వీలుండదు. బదులుగా రోబోటిక్ సర్జరీని ఎంచుకునే కోతలు ఉండవు, సర్జరీ తర్వాత 15 రోజుల నుంచే కీమో, రేడియేషన్ మొదలుపెట్టవచ్చు. కాబట్టి సర్జరీ తదనంతర కేన్సర్ చికిత్సలను త్వరగా మొదలుపెట్టి కేన్సర్‌ను అదుపులోకి తెచ్చుకోవడం కోసం రోబోటిక్ సర్జరీలను ఎంచుకోవచ్చు.

## మామూలు సమస్యలే అని తీసిపారేయకండి..

# ఈ లక్షణాలు క్యాన్సర్ కావచ్చు..

మనలో ఎవరూ వైద్యుల దగ్గరకు వెళ్లడానికి ఇష్టపడరు, అయినా, మన శరీరానికి అంతా బాగానే ఉందని నిర్ధారించుకోవడానికి కనీసం సంవత్సరానికి ఒకసారి చెక్ అప్ చేయడం చాలా అవసరం. శరీరంలో మనకు తెలియకుండా జరిగే మార్పులను తెలుసుకోవడమే కాదు ముందు జాగ్రత్త చర్యలు తీసుకునే వీలుంటుంది. అలాగే వైద్యులు చెప్పిన విషయాలను కూడా పాటించాలి.



1. నొప్పులు, పుండ్లు

చాలా సార్లు, చాలా మంది నొప్పులు, పుండ్లు తగ్గని వాటిని గమనించవచ్చు కానీ పెద్దగా పట్టించుకోరు. ఇది నోటి ప్రాణాంతక క్యాన్సర్ కావచ్చు. అది నోటి క్యాన్సర్ పెరుగుదల అని ఊహిస్తే, ఆ సమయంలో, గాయాలు సులభంగా కోలుకోవు. మద్యం, ధూమపానం చేసే వారిలో ఈ లక్షణాలు బయటపడితే కనక పరిస్థితులు భయంకరంగా ఉంటాయి.

2. బరువు తగ్గడం

చాలా క్యాన్సర్లు ఆహారంలో, జీవన శైలిలో మార్పులు చేయకుండానే బరువును కోల్పోయేలా చేస్తాయి. ఇది కండర ద్రవ్యరాశి, కొవ్వు ద్రవ్య రాశి రెండింటినీ కలిగి ఉంటుంది. ఈ లక్షణాలు ఊపిరితిత్తులు, ప్యాంక్రియాస్ లేదా కడుపులో క్యాన్సర్ లక్షణాలు కావచ్చు.

3. అలసటగా అనిపించడం, శక్తి తక్కువగా ఉండటం..

ఎలాంటి అలసట లేకుండా పూర్తి చేసే సాధారణ పనులకు కూడా అలసిపోయినట్లు అనిపించినప్పుడు. ఈ కారణం లేని అలసట కొన్ని రకాల క్యాన్సర్‌లకు సూచన కావచ్చు. ఇది క్యాన్సర్ కాదా అని తెలుసుకోవడానికి సమగ్ర పరీక్షలు చేయించుకోవలసి ఉంటుంది.

4. మూత్రాశయం, ప్రేగు మార్పులు

పెద్దప్రేగు లేదా మల క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయితే అది నీటి విరేచనాలలో ఇబ్బందిని కలిగిస్తుంది. ఇది ప్రోస్టేట్ లేదా మూత్రాశయం ప్రాణాంతక క్యాన్సర్ పెరుగుదల కావచ్చు. మూత్ర విసర్జన చేసేటప్పుడు నొప్పితో పాటు రక్తం కనిపించే అవకాశం కూడా ఉంది.

5. మింగడంలో ఇబ్బందులు

మెడ, తల వ్యాధులు ఉదాహరణకు, రోగులు ఆహారం, పానీయాలను మింగడం కష్టంగా ఉంటుంది. గుండెల్లో మంట కడుపు వ్యాధి, స్వరపేటిక క్యాన్సర్ ప్రాణాంతక పెరుగుదల కూడా కావచ్చు.

ఇలాంటి సంకేతాలు ఏవి కనిపించినా సరే వాటిని అధిగమించాలంటే వైద్య సహాయం చాలా అవసరం. అయితే చికిత్స అవసరమే కానీ మనిషి ప్రశాంతంగా ఉండే విధంగా జీవనశైలిలో మార్పులు చేసుకోవాలి.

# మనసు ప్రశాంతంగా ఉండాలంటే ఇలా చేయండి

ఒత్తిడి తొలగి, మనసు ప్రశాంతంగా ఉండే మార్గాలను అనుసరిస్తే, ఒత్తిడికి సంబంధించిన రుగ్మతలు దరి చేరకుండా ఉంటాయి. అందుకోసం...



డీప్ బ్రీతింగ్: దీర్ఘ శ్వాసతో నాడీ వ్యవస్థ నెమ్మదించి, ఒత్తిడి తొలుగుతుంది. దీర్ఘ శ్వాసతో ఆక్సిజన్ శరీరంలోకి, మెదడుకు చేరుకుని, స్వాంతన పొందుతాం!

ధ్యానం: ధ్యానంతో మన ధ్యాస ఇతర అంశాల మీదకు వెళ్లకుండా ఉంటుంది. దాంతో మనసు, శరీరం నెమ్మదిస్తాయి. కార్టిసాల్, అడ్రెనలిన్ అనే స్ట్రెస్ హార్మోన్ల ఉత్పత్తి తగ్గి, మానసిక ప్రశాంతత దక్కుతుంది.

వ్యాయామం: వ్యాయామంతో శరీరం చురుగ్గా మారడంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా మెరుగవుతుంది. వ్యాయామంతో ఎండార్ఫిన్లు అనే ఫీల్‌గుడ్ హార్మోన్లు విడుదలవుతాయి. అలాగే ఒత్తిడికి సంబంధించిన కార్టిసాల్ హార్మోన్ ఉత్పత్తి తగ్గుతుంది.

నిద్ర: ఒత్తిడి పెరగకుండా ఉండాలంటే కంటి నిండా నిద్రపోవడం కూడా అవసరమే! నిద్ర లోపిస్తే శరీరంలో స్ట్రెస్ హార్మోన్ల ఉత్పత్తి పెరుగుతుంది. ఆందోళన, చీకాకు పెరుగుతాయి. నిద్రలేమితో స్పష్టమైన ఆలోచన కొరవడుతుంది. నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం కూడా సన్నగిల్లుతుంది.

సంగీతం: ఒత్తిడిని తొలగించడానికి సంగీతం తోడ్పడుతుంది. ఆందోళన స్థాయిలను తగ్గించి, గుండె వేగాన్ని అదుపులోకి తెచ్చే సామర్థ్యం సంగీతానికి ఉంది. కాబట్టి నచ్చిన సంగీతాన్ని వింటూ ఉండాలి.


డిజిటల్ డిటాక్సిఫికేషన్: స్మార్ట్ ఫోన్లు, కంప్యూటర్లు, టివిలకు రోజులో కొంత సమయం పాటు దూరంగా ఉండాలి.

నచ్చిన పనులు: రోజులో కొంత సమయాన్ని మన కోసం, మనకు నచ్చిన పనులు చేయడం కోసం కేటాయించాలి. మొక్కలు నాటడం, అభిరుచులకు పదును పెట్టడం లాంటివి చేయాలి.

దురలవాట్లు: ఒత్తిడి నుంచి తప్పించుకోవడం కోసం మద్యపానం, ధూమపానం లాంటివి అలవాటు చేసుకోకూడదు. అవి తాత్కాలిక ఉపశమనాన్ని అందించినా, దీర్ఘకాలంలో వ్యసనాలుగా మారి జీవితాన్ని దుర్భరం చేస్తాయి.

# గుండె సమస్యలు ఉన్నవారు ఈ గింజలు తింటే..!

తోటకూర గింజలను ప్రపంచంలోని కొన్ని ప్రాంతాల్లో ప్రధాన ఆహారంగా తీసుకుంటూ ఉంటారు. వీటిలో ఫైబర్, ప్రొటీన్, మాంగనీసు, మెగ్నీషియం లాంటి ఎన్నో కీలకమైన పోషకాలున్నాయి కాబట్టే ఈ ప్రాచీన గింజలను మన దేశంలో రామ్‌దానా (గ్రెయిన్ ఆఫ్ గాడ్) అనీ, రాజ్‌గిరా (గ్రెయిన్ ఆఫ్ కింగ్స్) అనీ పిలుస్తూ ఉంటారు. ఈ అద్భుతమైన గింజల్లోని పోషకాల గురించి తెలుసుకుందాం!



గుండెకు మేలు: వీటిలోని ఫైటోస్టెరాల్స్ మూలంగా అమరాంథ్ గింజలు కొలెస్ట్రాల్‌ను తగ్గించే గుణాలను కలిగి ఉంటాయి. కాబట్టి కార్డియో వ్యాస్క్యులర్ వ్యాధులున్న వాళ్లు వీటిని తప్పక తినాలి.

ఇన్‌ఫ్లమేషన్: ఈ గింజలు జీర్ణమయ్యే క్రమంలో విడుదలయ్యే పెప్టైడ్స్‌తో శరీరం యాంటీ ఇన్‌ఫ్లమేటరీ ప్రభావానికి లోనవుతుంది. అలాగే ఈ గింజల్లోని బయో యాక్టివ్ పెప్టైడ్ అయిన లునాసిన్ కేన్సర్ నుంచి రక్షణ కల్పిస్తుంది.

ప్రొటీన్: వృక్షాధార మాంసకృత్తుల మీద ఆధారపడిన వాళ్లకు అమరాంథ్ చక్కని ప్రొటీన్ ప్రత్యామ్నాయం. 100 గ్రాముల గింజల్లో 13.27 గ్రాముల ప్రొటీన్ ఉంటుంది. పైగా దీన్లో సెపోనిన్ పరిమాణం తక్కువ కాబట్టి ఈ గింజలను నానబెట్టి వండుకోవలసిన అవసరం లేదు. పైగా పేగుల ఆరోగ్యానికి కూడా ఈ గింజలు మేలు చేస్తాయి.

ఫైబర్: ఈ గింజలు పేగుల మీద ప్రిబయోటిక్ ప్రభావాన్ని కనబరుస్తాయి. ఫలితంగా పేగుల ఆరోగ్యానికి తోడ్పడే షార్ట్ చెయిన్ ఫ్యాటీ యాసిడ్ల సింథసిస్ పెరుగుతుంది.

మైక్రో న్యూట్రియంట్లు: క్యాల్షియం, ఫాస్ఫరస్, మెగ్నీషియం, ఐరన్, మాంగనీస్, జింక్, కాపర్ లాంటి ఖనిజ లవణాలు కూడా ఈ విత్తనాల్లో పుష్కలంగా ఉంటాయి. విటమిన్ బి6, ఫోలేట్ లాంటి విటమిన్లకూ వీటిలో కొదవ ఉండదు.

వంటకాలు ఇలా: ఈ గింజల పిండితో రోటీలు చేసుకోవచ్చు. దోసెలు పోసుకోవచ్చు. సిరీల్‌గా తినవచ్చు. కట్‌లెట్స్, పోరిడ్జ్ చేసుకోవచ్చు. పిజ్జా బేస్‌గా కూడా వాడుకోవచ్చు.

# నిమ్మకాయతో ఇన్ని ప్రయోజనాలు ఉన్నాయా?



ఏ కాలంలోనైనా నిమ్మరసం తాగితే కాస్త చురుకు, ఒంటిలో తాజాదనం వస్తుంది. అయితే చర్మం ఆరోగ్యం కోసం నిమ్మతో స్నేహం చేయాల్సిందే. వేటికోసమో తిరగకుండా.. వంటగదిలో ఉండే నిమ్మతో ఎలాంటి సైడ్ ఎఫెక్టులు లేకుండా ఆరోగ్యంగా ఉండవచ్చు ఇలా..నిమ్మరసం లేదా నిమ్మకాయను సగానికి కోసి ముఖంపై మసాజ్ చేసినట్లు రుద్దితే కాస్త మంటగా అనిపిస్తుంది. చిన్నటి నల్లని వలయాలు మటుమాయం అవుతాయి. ఇందులో విటమిన్ –సి పుష్కలం. పైగా కొల్లాజిన్ ఉత్పత్తికి తోడ్పడుతుంది కాబట్టి చర్మం పాడవ్వకుండా ఉంటుంది. ఒక బౌల్‌లో టేబుల్ స్పూన్ నిమ్మరసం, అంతే సమపాళ్లలో తేనె కలపాలి. ఆ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి ఇరవై నిముషాలు ఆగిన తర్వాత ఫేస్‌వాష్ చేసుకోవాలి. ఎంతో ఫ్రెష్‌గా అనిపిస్తుంది. ఒక చిన్న అలొవెరా ఆకులోని జెల్ తీసుకుని దానికి నిమ్మరసం కలిపి ముఖంమీద ఉండే నల్లటి వలయాల దగ్గర పట్టిస్తే మంచి ఫలితం ఉంటుంది. ఒక బౌల్‌లో టేబుల్ స్పూన్ నిమ్మరసంలోకి కొద్దిగా పసుపు వేయాలి. ఆ పేస్ట్‌ను ముఖానికి లేదా నొప్పులు ఉండే చోటు పట్టిస్తే నొప్పులు తగ్గిపోతాయి. కోడిగుడ్డు తెల్లసొన, నిమ్మరసం కలిపి ఆ మిశ్రమాన్ని పట్టిస్తే చర్మం తాజాగా ఉంటుంది. నిమ్మరసంలో బేకింగ్ సోడా కొద్దిగా వేసి ఆ మిశ్రమాన్ని పట్టిస్తే అది అద్భుతమైన డియోడ్రెంట్‌లా పని చేస్తుంది. వేటినీ మిక్స్ చేయకుండా కేవలం నిమ్మరసాన్ని ముఖానికి పట్టించుకుంటే చాలు.. పలురకాల చర్మ సమస్యలన్నీ తొలగిపోతాయి. చర్మానికే కాదు జుట్టు సంరక్షణకూ నిమ్మ పాత్ర ఎనలేనిది. నిమ్మతొక్కను ఎండబెట్టి దాన్ని పొడిగా చేసుకోవాలి. రెండు టేబుల్ స్పూన్ల నిమ్మతొక్క పొడిలోకి రెండు టేబుల్ స్పూన్ల రోజ్ వాటర్ వేసి పేస్ట్‌కు సరిపడినట్లు రోజ్‌వాటర్ పోసి మిశ్రమాన్ని కలపాలి. ఈ పేస్ట్‌ను ముఖానికి పట్టించి ఇరవై నిముషాల తర్వాత కడిగేస్తే.. వలయాలు, నొప్పులు తగ్గిపోతాయి. చర్మం మిలమిలలాడి యంగ్ లుక్ వస్తుంది.



## పవన్ "ఓజి" షూట్ పై లేటెస్ట్ అప్డేట్.!




ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ చిత్రాల్లో యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు సుజీత్ తెరకెక్కిస్తున్న పవర్ ఫుల్ యాక్షన్ డ్రామా "ఓజి" కూడా ఒకటి. చాలా కాలం తర్వాత పవన్ పొటెన్షియల్ కి తగ్గ పర్ఫెక్ట్ సినిమాగా భారీ యాక్షన్ హంగులతో అయితే తెరకెక్కుతున్న ఈ చిత్రం రీసెంట్ గానే ముంబై, పూణే లలో అయితే సాలిడ్ యాక్షన్ సీన్స్ సహా ఓ సాంగ్ ని అయితే కంప్లీట్ చేసుకుంది.ఇక ఇప్పుడు పవన్ బ్రేక్ లో ఉండి పొలిటికల్ పనుల్లో బిజీగా ఉండగా ఇక నెక్స్ట్ షెడ్యూల్ పై అయితే ఇప్పుడు క్లారిటీ తెలుస్తుంది. ఈ అప్డేట్ ప్రకారం అయితే ఓజి నెక్స్ట్ షెడ్యూల్ హైదరాబాద్ లో ఈ మే 17 నుంచే స్టార్ట్ కానుండగా కొన్ని రోజులు పాటు సాగనున్న ఈ షూట్ లో మరిన్ని కీలక సన్నివేశాలు మేకర్స్ తెరకెక్కించనున్నారట. ఇక ఈ చిత్రంలో ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్ గా నటిస్తుండగా డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు.

## టాక్..పర్ఫెక్ట్ డైరెక్టర్ తో మాస్ మహారాజ్.?



ప్రస్తుతం మాస్ మహారాజ రవితేజ హీరోగా దర్శకుడు మహేష్ తో "టైగర్ నాగేశ్వరరావు" అనే భారీ పాన్ ఇండియా సినిమా చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. ఇక ఈ సినిమాతో పాటుగా మరిన్ని చిత్రాలు అయితే రవితేజ హీరోగా ఒకొకటి ఫిక్స్ చేస్తున్నట్టుగా తెలుస్తుంది. మరి తన లైనప్ లో ఇప్పుడు ఓ ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ లాక్ కానున్నట్టుగా తెలుస్తుంది.మరి ఈ సినిమా మరెవరితో కూడా కాదు తన మొదటి సినిమాతోనే సాలిడ్ కామెడీ ఎంటర్టైనర్ ని ఇచ్చిన దర్శకుడు అనుదీప్ కేవీ తో అన్నట్టు తెలుస్తుంది. మరి కాంబోలో సినిమా పడితే మాస్ మహారాజ్ వింటేజ్ కామెడీ టైమింగ్ కి అనుదీప్ కామెడీ టైమింగ్ కి పర్ఫెక్ట్ గా సింక్ అయ్యిందంటే ఓ రేంజ్ లో ఫన్ రైడ్ ఉంటుంది అని చెప్పొచ్చు. మరి ఈ పర్ఫెక్ట్ కాంబినేషన్ లో సినిమా ఉందో లేదో కాలమే నిర్ణయించాలి.

## డబుల్ ఇస్మార్ట్.. హిట్ కాంబినేషన్ రిపీట్!




ఆ మధ్య వరుస పరాజయాలతో ఇబ్బందులు పడిన టాలీవుడ్ డైనమిక్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్.. దాదాపుగా అదే పరిస్థితిని ఎదుర్కొన్న ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేనిని ఒకేసారి హిట్ ట్రాక్ ఎక్కించిన చిత్రం 'ఇస్మార్ట్ శంకర్'. ఏమాత్రం అంచనాలు లేకుండానే వచ్చిన ఈ మాస్ ఎంటర్టైనర్ మూవీ భారీ కలెక్షన్లతో అద్భుతమైన విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే.'ఇస్మార్ట్ శంకర్' హిట్ తర్వాత దీనికి సీక్వెల్గా 'డబుల్ ఇస్మార్ట్' మూవీని చేస్తామని అప్పట్లోనే దర్శకుడు పూరీ జగన్నాథ్ వెల్లడించాడు. కానీ ఎవరికి వాళ్లు తమ తమ ప్రాజెక్టులతో బిజీగా ఉండడంతో ఈ ప్రాజెక్ట్ పట్టాలెక్కలేదు. ఇలాంటి పరిస్థితుల్లో రెండు రోజుల క్రితమే ఉస్తాద్ రామ్ – పూరీ జగన్నాథ్ కాంబోలో మరో సినిమా రాబోతుందని అధికారిక ప్రకటన వెలువడింది.ముందుగా ప్రకటించిన ప్రకారమే పూరీ జగన్నాథ్ – రామ్ పోతినేని కలిసి చేస్తోన్న మరో సినిమాకు సంబంధించిన అఫీషియల్ అనౌన్స్మెంట్ తాజాగా వెలువడింది. వీళ్లిద్దరి డ్రీమ్ ప్రాజెక్టు 'డబుల్ ఇస్మార్ట్'ను చేస్తున్నారు. రామ్ పుట్టినరోజు (మే 15) సందర్భంగా ఈ మూవీకి సంబంధించిన టైటిల్ పోస్టర్ను విడుదల చేశారు. ఇందులో శివలింగం త్రిశూలం మాత్రమే చూపించారు. నక్సెన్సెషనల్ కాంబినేషన్లో రాబోతున్న 'డబుల్ ఇస్మార్ట్' మూవీని పాన్ ఇండియా రేంజ్లో తెలుగు తమిళం మలయాళం కన్నడం హిందీ భాషల్లో రూపొందిస్తోన్నారు. దీన్ని పూరీ కనెక్ట్స్ బ్యానర్పై పూరీ జగన్నాథ్ చార్మీ కౌర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అంతేకాదు ఇంకా షూటింగ్ మొదలు కాని ఈ సినిమాను వచ్చే ఏడాది మార్చి 8వ తేదీన రిలీజ్ చేస్తామని ప్రకటించారు.


ఇదిలా ఉండగా.. ఉస్తాద్ రామ్ పోతినేని హీరోగా పూరీ జగన్నాథ్ తెరకెక్కించే ఈ సినిమాకు సంబంధించిన స్క్రిప్టు వర్క్ దాదాపుగా పూర్తైనట్లు తెలిసింది. మిగిలిన ప్రీ ప్రొడక్షన్ వర్కు కూడా పూర్తి చేసుకుని ఈ సినిమాను ఈ ఏడాది జూలైలో లేదా ఆగస్టులో ప్రారంభిస్తారని అంటున్నారు. ఇక ఇందులో నటించే నటీనటులు టెక్నీషియన్ల వివరాలను త్వరలోనే ప్రకటిస్తారని చిత్ర యూనిట్ సభ్యులు తెలిపారు.

## హృతిక్ ఇలా అడగడం మొదటిసారి..!



ఎంత పెద్ద స్టార్ హీరో అయినా సరే తన పాత్ర ప్రేక్షకులకు నచ్చిందా లేదా అన్నది తెలుసుకోవాలని అనుకోవడం కామనే. బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. లాస్ట్ ఇయర్ విక్రం వేద సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన హృతిక్ ఆ సినిమాలో తన పాత్ర లో మెప్పించాడు. తమిళంలో సూపర్ హిట్టైన విక్రం వేద సినిమాను హిందీలో అదే రేంజ్ లో రీమేక్ చేశారు. హృతిక్ రోషన్ సైఫ్ అలీ ఖాన్ నటించిన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర కూడా మంచి వసూళ్లను రాబట్టింది.ఇక ఈ సినిమా ఎప్పుడెప్పుడు ఓటీటీలోకి వస్తుందా అని ఆడియన్స్ ఎదురుచూశారు. లేటెస్ట్ గా విక్రం వేద ఓటీటీలో రిలీజైంది. జియో సినిమా లో హిందీ విక్రం వేద స్ట్రీమింగ్ అవుతుంది. ఈ సినిమా హిందీ రిలీజ్ టైం లో హృతి డైరెక్ట్ గా ఆడియన్స్ రివ్యూ అడిగాడు. ఈ సినిమా కోసం మీరు ఎంతగానో ఎదురు చూశారని తెలుసు.. ఈ సినిమాలో తాను కొత్తగా ప్రయత్నించాను.. అది తనకు కాస్త ఇబ్బంది కలిగించింది. ఇది మిమ్మల్ని ఆకట్టుకుందా లేదా.. ఓటీటీ లో సినిమా చూసిన వాళ్లు తన పాత్రపై అభిప్రాయాన్ని పంచుకోండి అంటూ హృతిక్ తన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.విక్రం వేద సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ హిందీ ఆడియన్స్ కు సర్ ప్రైజ్ చేసింది. ఇక ప్రస్తుతం హృతిక్ రోషన్ సిద్ధార్థ్ ఆనంద్ డైరెక్షన్ లో ఫైటర్ సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాతో మరోసారి తన స్టైల్ ఆఫ్ యాక్షన్ చూపించనున్నాడు. క్రిష్ సినిమాల సీక్వెన్స్ తో సత్తా చాటిన హృతిక్ రోషన్ త్వరలో క్రిష్ సీక్వెల్ ని మొదలు పెడతారని తెలుస్తుంది. వార్ 2తో కూడా హృతిక్ ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేయనున్నాడు.హిందీ బాక్సాఫీస్ పై హృతిక్ తన స్టామినా చూపిస్తున్నారు. రాబోయే సినిమాలతో మరోసారి తన మార్క్ సెట్ చేయాలని చూస్తున్నారు. వార్ 2లో మన యంగ్ టైగర్ ఎన్.టి.ఆర్ కూడా నటిస్తున్న విషయం తెలిసిందే.

## ప్రభాస్ పై నమ్మకం.. రూ.2100 కోట్లు?



బాహుబలి తర్వాత నుంచి యంగ్ రెబెల్ స్టార్ ప్రభాస్ వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నాడు. ఇలా ఇప్పటికే పలు చిత్రాలతో ప్రేక్షకులను అలరించిన అతడు.. ఇప్పుడు మరికొన్ని ప్రాజెక్టులను లైన్లో పెట్టుకుని వాటిని ఒక్కొక్కటిగా చేసుకుంటూ వస్తున్నాడు. వీటన్నిటికీ కలిపి ప్రభాస్ కొన్ని కోట్ల బిజినెస్ చేయబోతున్నాడని ట్రేడ్ వర్గాలు వెల్లడిస్తున్నాయి.పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ అతి కొద్ది రోజుల్లోనే 'ఆదిపురుష్' అనే చారిత్రక సినిమాతో రాబోతున్నాడు. రామాయణం నేపథ్యంతో తెరకెక్కిన ఈ సినిమాపై అంచనాలు తారస్థాయిలో ఉన్నాయి. అందుకు అనుగుణంగానే ఈ సినిమాకు ఏకంగా థియేట్రికల్ రైట్స్ ద్వారానే రూ. 350 కోట్లకు పైగా బిజినెస్ జరిగినట్లు ట్రేడ్ వర్గాలు తెలిపాయి.'ఆదిపురుష్' మూవీ తర్వాత యంగ్ రెబెల్ స్టార్ ప్రభాస్ 'సలార్' అనే సినిమాలో నటిస్తున్న విషయం తెలిసిందే. ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న ఈ సినిమా కూడా ఎన్నో అంచనాలతో రాబోతుంది. దీంతో దీనికి ముందుగానే డిమాండ్ భారీ స్థాయిలో ఏర్పడింది. ఇక ఈ చిత్రం ఏకంగా రూ. 600 – 700 కోట్లు మేర బిజినెస్ చేసిందని ట్రేడ్ వర్గాల సమాచారం. ఇక తెలుగు సినీ చరిత్రలోనే అత్యధిక బడ్జెట్ తో తెరకెక్కుతోన్న చిత్రమే 'ప్రాజెక్టుకే'. మహానటి డైరెక్టర్ నాగ్ అశ్విన్ రూపొందిస్తున్న ఈ సినిమా పాన్ వరల్డ్ రేంజ్ లో రాబోతుంది. ఇక ఈ సినిమాకు ఏకంగా రూ. 800 కోట్లు బిజినెస్ జరగబోతున్నట్లు ట్రేడ్ వర్గాలు ముందుగానే అంచనా వేస్తున్నాయి. వీటితో పాటు ప్రభాస్.. మారుతి దర్శకత్వంలో మరో సినిమాను కూడా చేస్తున్నాడు. హర్రర్ కామెడీ జోనర్ లో రాబోతున్న ఈ సినిమాకు మాత్రం రూ. 250 కోట్లు బిజినెస్ జరగబోతున్నట్లు అంచనా వేస్తున్నారు.ఇలా ఈ సినిమాలన్నీ కలిపి ప్రభాస్ భుజంపై రూ. 2000 – 2100 కోట్లు మేర బిజినెస్ భారం పడుతుందని సమాచారం. అయితే ఆయా సినిమాలు విడుదల అయ్యే సరికి ఈ బిజినెస్ విలువు పెరిగే ఛాన్స్ ఉంది. తగ్గిపోయే అవకాశం కూడా ఉందని చెప్పుకోవచ్చు.

## డే 9 "కేరళ స్టోరీ" సెన్సేషనల్ వసూళ్లు.!




రీసెంట్ గా ఇండియన్ సినిమా దగ్గర పలు కాంట్రవర్సీ ల మధ్య రిలీజ్ కి వచ్చిన లేటెస్ట్ చిత్రం "కేరళ స్టోరీ". కొన్ని నిజ జీవిత సంఘటనల ఆధారంగా తెరకెక్కించిన ఈ చిత్రంలో అదా శర్మ, సిద్ది ఇద్నాని తదితరులు కీలక పాత్రల్లో నటించారు. మరి ఈ సినిమా అయితే మొదటి రోజు సాలిడ్ ఓపెనింగ్స్ ని అందుకోగా ఇప్పుడు అయితే మొత్తం 9 రోజుల రన్ ని ఈ చిత్రం కంప్లీట్ చేసుకుంది.అయితే ఈ చిత్రం 9వ రోజు మాత్రం భారీ జంప్ తీసుకుందని చెప్పాలి. మొదటి రోజు 8 కోట్ల మేర వసూళ్లు రాబట్టగా 9వ రోజుకి ఏకంగా 19 కోట్లకి పైగా మేర గ్రాస్ ని అందుకున్నట్టుగా తెలుస్తుంది. దీనితో ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర ఏ లెవెల్లో పెర్ఫామ్ చేస్తుందో అర్థం చేసుకోవచ్చు. దీనితో ఈ సినిమా మొత్తం 9 రోజుల్లో 112 కోట్లకి పైగా రాబట్టింది. ఇక ఈ చిత్రాన్ని సుదీప్తో సేన్ దర్శకత్వం వహించగా విపుల్ షా నిర్మాణం వహించారు.

Ph: 7660027682
SNEHA MACS Ltd
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
Regd.No. TS/DCO/HYD/MACS/2017/314Dt 30th May 2017
SNEHA GROUP OF ORGANISATIONS SNEHA CLUB 22 YEARS CELEBRATIONS
మీ డిపాజిట్ 7 సం.కే రెట్టింపు (DOUBLE)
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ల కు చదువుకు, పెళ్లి కోసం కానుకగా
5 సం.ల ఫిక్స్ డ్ డిపాజిట్ పై 12% వడ్డీ
గత 20 సం.లు గా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం
H.No.6-2-19/3/12, 3rd Floor,DOULAT PLAZA, LAKDIKAPOOL, HYDERABAD,TELANGANA - 500 004
Email: snehamacsltd@gmail.com

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989